Regd No. M. 3813

గోలకొండ కవులసంచిక
చందాదారులకు
౧ రూపాయి
మే నెలకు.
గోలకొండ పత్రిక
త్రూప్ బజారు,
హైద్రాబాదు-దక్కన్.

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు జాతీయపత్రిక

హైద్రాబాద నిజాంరాష్ట్ర పరిపాలనము
గోలకొండ బుక్ డిపో
త్రూప్ బజారు, హైద్రాబాదు.

సంపుటము ౧౨

హైద్రాబాదు - దక్కన్ ౨౯ ఇస్ఫందార్ ౧౩౪౭ ఫ.
శా.శ.౧౮౬౯ ఈశ్వరనామ సంవత్సర పుష్య బ॥ ౧౪ సోమవారము

సంచిక ౭౪

అంతర్జాతీయ రాజకీయములలో

జీవనాశక్తిగా నుండదలచిన గ్రేటుబ్రిటన్

భారత దేశమునకు సంపూర్ణస్వరాజ్య మొసగవలెను

బ్రిటిషుసామ్రాజ్యము ప్రకృతినియమమునకులోబడును

బాబు సుభాషుచంద్రబోసు గారి ప్రబోధము

ఫెడరల్ శాసన సభలో

హైదరాబాదు ప్రాతినిధ్యత

ప్రజాభిప్రాయాధీనమగు బాధ్యతాయుత పరిపాలన మేర్పడవలెను

నూతన శాసన రచనము మతదృష్టిలో గాక కేవలము జాతీయ, ప్రజాసత్త దృక్కోణములో జరుగవలయును

హైదరాబాదు శాసనసభా విస్తృతి తత్వము నిర్ణీతముగా నుండగూడదు

మహారాష్ట్రుల సూచిత రాజకీయ సంస్కరణలు

"ఫెడరల్ శాసనసభయందు హైదరాబాదు సంస్థానమున కొసగబడిన ప్రాతినిధ్యమును మతవర్గముగా విభక్తపరచవలదు. ఆశాసన సభయందే సంస్థానపు ప్రజాప్రాతినిధ్యము పరిపూర్ణముగా దేర్పరచునటుల నుండవలయును. ఈసంస్థానమున ..."

స్వాతంత్ర్య ప్రమాణము

సరిహద్దునుండి పండితునిరాక

ఆంధ్రమహాసభాధ్యక్షుల పర్యటనము

(గోలకొండ విలేఖరి)

ఆరోగ్యవారము

సర్ అక్బరుగారు బహుమాన ప్రదానము గావించెదరు

(గోలకొండ విలేఖరి)

గోలకొండపత్రిక విడిపత్రుల విక్రయ కేంద్రములు

హైదరాబాద

1. గణపతిభవన్, అబిడురోడు.
2. గులాందస్తగీర్ బుక్సెల్లర్స్, విక్టోరియాహోటల్.
3. భారతి వస్తుభాండర్, సుల్తాన్‌బజారు, చావుడి.
4. ఆంధ్రశ్రీకంపెనీ, కాంకోటు.

సికింద్రాబాద

1. ఇ. సత్యనారాయణ, న్యూస్ యేజెంటు, 108 జేమ్సుస్ట్రీటు.
2. శ్రీరామా బుక్ డిపో మార్కెటుస్ట్రీటు.

— చీఫ్ ఏజంటు.

అమూల్య పాఠము

ఆబ్కారిమంత్రి ప్రచ్ఛన్నము: సబ్‌యిన్‌స్పెక్టరాశ్చర్యము

ప్రజాసేవకులవలన దుష్పరివర్తనా నిర్మూలన మంత్రోపదేశము

ప్రజాక్షేమదాయకమనదు పోలీసుమంత్రి పోలీసు శాఖయందు విరివిగా జరుగుచుండు లంచగొండితనము, దుష్ప్రవర్తన మెటుల నిర్మూలించుటకు ప్రయత్నించుచున్నది అభిప్రాయమునుండి [illegible] పత్రికలో [illegible]

[illegible]

"హుజూర్! నాదూక్ అందంగా బలంగా వుండేదండి. ప్రభూ యూనిఫారముపై దయదల చాలి, బతికించాలి" అన్నాడు జగ్గాలు.

"ఇది పోలీసుస్టేషనా, కాంగ్రెసు ఆశ్రమం కాదు. [illegible]

[illegible]

పొంతనం. హానికారి పాటింపువారి, సలీ తరువాయి గుల్లాల ఇక్కడ [illegible]

"(అతివినయంగా) కోదండ సర్కార్ నిజమైనదేనా సాలించా. [illegible] ప్రభువులు మీరే అలా సెలవిస్తే మాగతే" అన్నాడు జగ్గాలు.

[illegible] సబ్‌యిన్‌స్పెక్టరయోమయంగా [illegible] అమూల్యపాఠము [illegible]

వచ్చినవి! వచ్చినవి!

హిజ్ మాస్టర్స్ వాయిస్ (హెచ్. ఎం. వి.) కంపెనీవారియొక్క తెలుగుభాషయందలి ఫిలిమ్‌రికార్డులు.

సరస్వతి టాకీస్ వారి గొప్పచిత్రములు

ద్రౌపదివస్త్రాపహరణం, మరియు కనకతార

ఫిలిం పాటలు

SN.	619	మేమూరి గగ్గయ్య
,,	620	మిస్. పి. రామతిలకం
,,	621, 611	మాస్టర్ పి. సూరిబాబు

చిత్రనళీయంఫిలిం డ్రామా సెట్టు

శ్రీ రామాఫిలిం లిమిటెడ్‌వారి ప్రతిభావంతమగు చిత్రనళీయంఫిలిం డ్రామ అపూర్వ కథానాయకులగు అద్దంకి శ్రీరామమూర్తి; మిస్. శ్రీరంజని, యితరులు నటించినారు.

నేటి తెలుగు రికార్డులలో ఇవి అత్యుత్తములని తేల్చబడినవి.

అడ్రెస్
బి. జి. చిన్నలింగి,
జాంబాగ్, హైదరాబాదు-దక్కన్.

సరోజినీగారి ఆగమన సన్నాహములు

పోలీసువారి కట్టుదిట్టములు

ప్రజల నష్ట కష్టదాయకములు

ప్రజలు దుర్భిక్షమువలన అధోగతిపాలైనను, పశువులు మేతలేక అల్లాడినను విరివిగా ధనము వ్యయపరచబడినది

భావకవి రామమూర్తి పంతులు.

సరోజినీగారు హైదరాబాదు రాష్ట్రమునకు వచ్చునన్న వార్త వినగానే ఒక నెలకు ముందునుండియే స్వాగత సన్నాహములు ప్రారంభమగును. జిల్లా పోలీసువారికిని, నగర పోలీసువారికిని చేతులనిండుగా పని దొరకును. నగర పోలీసు కచ్చేరిలో నైపాయి (సీగా) శాఖ [illegible]

[illegible]

[illegible] ప్రభుత్వము వారి పుణ్యమా అన్నట్లు సెలవిచ్చి వ్యవహారముల రక్షించినారు. [illegible]

[illegible] జనాములు కొట్టుట దస్తావులు పెట్టుట, మొదలగు అపహ్యముగా తిట్టుట మొదలగు కరించారు. మాడి చెప్పులారి వినియున్నాము. ఇట్టివి జరుగకుండ పోలీసుజవానులకు పాఠములు పెట్టుట చాల యవసరము.

ఆంధ్ర ప్రతిభ

ఆంధ్ర వ్యక్తిత్వ ప్రకటనకు ఆంధ్ర రాష్ట్ర నిర్మాణము, ఆంధ్ర భాషాభివృద్ధి అత్యవసరములు

ఆంధ్రులలో కేంద్రీకృత కార్యదీక్ష హెచ్చవలయును

తూ. గో. ఆంధ్ర మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసము

ఆంధ్రత్వము ఆంధ్రభాష మహోత్తర శక్తి సమన్వితములని అన్యజాతీయులు వారిని "ఆంధ్రులకద్ద మహారాష్ట్రులు రాజనీతి నేర్వవలెనని" తాలూకు గాంధరులు వచించెను. "ఆంధ్రులు పాలకజాతివారు" అని డాక్టరు మూంజే చెప్పియుండెను. ధాన్యకటక, విజయనగర, ఓరుగంటి సామ్రాజ్యములను రమారమి వేయి సంవత్సరములు ఆంధ్రులు పరిపాలించిరి, ౧౫౬౫వ సం॥ తల్లికోట యుద్ధము ఒకఘట్టముగా ఏర్పడి అప్పటినుండి ఆంధ్రప్రతిభ సన్నగిలజొచ్చెను. దక్షిణాది మధుర, తంజావూరులలో ఆంధ్ర నాయక రాజ్యములు కొంతకాలము సాగెను ఏదైనను మూడు నాలుగువందల సంవత్సరములనుండి ఆంధ్రజాతి గాఢనిద్రలోనుండుట తటస్థించెను. చరిత్రాత్మకమైన ఆంధ్రజాతినిమించి నేడు భారతవర్షములో వంగజాతి ప్రాముఖ్యస్థానమలంకరించుచున్నది. తమిళులుకూడ తెలుగువారికన్న ముందంజవేయుకలిగిరి ఆంధ్రులకన్న తమిళుల ఔన్నత్యమునకు కారణములివి:—

౧. పూర్వాంధ్రదేశముకంటె ముందుగా ౧౮౫౭ సం॥ ప్రతమే తమిళ వాటికి రైలుపడుటచే తమిళులు మద్రాసు రాజధాని రాజకీయ నాయకత్వమును సంపాదించుట.

౨. పశ్చిమాంధ్రజిల్లాలు నిరంతర క్షామపీడిత ప్రాంతములుగనుండుట.

౩. ఆంధ్రులలో సంఘీభావము, ఏకాభిప్రాయము, ఏక నాయకత్వము లేకపోవుట.

౧౯౦౫ సం॥ వందేమాతర ఉద్యమముతోనే ఆంధ్రులలో రాష్ట్రాభిమానము ఉదయించినను శ్రీ కే. వి. యన్. శర్మగారి యాజమాన్యమున ౧౯౧౩ బాపట్ల ప్రథమాంధ్ర మహాసభతో ఆంధ్రోద్యమము క్రియా రూపమునకు వచ్చెను. ఆంధ్రోద్యమ చరిత్రను వివరించునప్పుడు శ్రీ. కే. కొండ వెంకటప్పయ్య పంతులు గార్ల యత్నములను స్మరించి తీరవలయును. శ్రీయుతులు ఆంధ్రపత్రిక వ్యవస్థాపకులు నాగేశ్వరరావు పంతులు, దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులు, దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు, డా. పట్టాభి సీతారామయ్య, కే. వి. ఆంధ్ర రాష్ట్రోద్యమముకై అత్యధికముగ పాటుబడియుండిరి.

౧౯౧౩ నుండి అయిదు సంవత్సరములు మాత్రమే ఆంధ్రోద్యమము తీవ్రముగ నడచుచుండెను. ౧౯౧౭ సం॥ నుండి ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘము ఏర్పడగనే ఆంధ్రమహాసభపై మోజు తగ్గెను రాష్ట్రీయ కాంగ్రెసు మహాసభతోబాటు ఆంధ్రమహాసభ యేదోవిధముగ జరుగుచుండెడిది. ౧౯౨౧ ప్రాంతమున ఒకప్పుడు ఆంధ్రమహాసభలోను, ౧౯౨౪ కాకినాడ ఆంధ్రమహాసభలోను ఆంధ్రులకు మాతృసంస్థయైన ఆంధ్ర మహాసభనే రద్దుచేయుమని పట్టుదలతో తీర్మానములు వచ్చినవి.

మొదటిసారి శ్రీ కే. ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాల కృష్ణయ్య పంతులు గారి సహాయముతోను, రెండవసారి గా. బులుసు సాంబమూర్తి, డాక్టరు పట్టాభి గార్ల సహాయముతోను నేను ఆ ప్రతిఘటనలను నిగ్రహింపగలిగితిని. ౧౯౨౧ నుండి ౧౯౨౮ వరకు ఆ యేడుసంవత్సరములు నా ఆంధ్రమహాసభా కార్యదర్శిత్వములో రాష్ట్రకాంగ్రెసు మహాసభతో ప్రత్యక్ష సంబంధము లేకుండ ఆంధ్రమహాసభను స్వతంత్ర సంస్థగా నడుపగలిగితిని.

మొదటిలోవలె నేడు ఆంధ్రరాష్ట్రోద్యమము తీవ్రముగ సాగుచున్నందులకు సంతసమగుచున్నది. ఈపట్టు అమితదీక్షతో రాష్ట్రసిద్ధియగువరకు విరంతరాందోళనము సాగింపవలెను. ఫెడరేషను రాకుండగనే మనము రాష్ట్రమును సంపాదించి తీరవలయును. ఆంధ్ర రాష్ట్రాందోళనకు మండలాంధ్రసభలు మిక్కిలి అవసరము. నేవిదివరలో గుంటూరు, కృష్ణ, తూర్పుగోదావరి జిల్లాసభల నేర్పాటు చేసియుంటిని. "బళ్ళారిజిల్లా ఆంధ్రమహాసభ" యనుపేరతో ఒకసంఘము బళ్ళారిలో ప్రారంభించియుంటిని.

పశ్చిమాంధ్రులకును మన పూర్వాంధ్రులకును మధ్య కలిగిన అభిప్రాయభేదములను సవరించి ఏకాభిప్రాయముతో రాష్ట్రాందోళన చేయుటకై బెజవాడలో ఏర్పడిన ఆంధ్ర మహాసభోపసంఘమువారు "శ్రీబాగ్ ఒడంబడిక" ను సూచించిరి దానిని ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు సంఘము ఆంధ్రమహాసభా స్థాయిసంఘము అంగీకరించెను.

[రాయలసీమకు హైకోర్టుగాని, రాజధానిగాని ఏదోయొకటి నిచ్చుట, అనంతపురములో ఆంధ్రవిశ్వవిద్యాలయము రెండవకేంద్రమును నేర్పరచుట, జనసంఖ్యను బట్టిగాక జిల్లాలవారీగా శాసనసభాస్థానములను నిర్ణయించుట, మొదలగు ప్రాజెక్టుల నిర్మాణములో రాయలసీమకు ప్రాముఖ్యమునిచ్చుట— యీ ఒడంబడికను అన్యోన్యత్వ సంప్రతింపులచే మార్పులేవ వచ్చును.] ఒడంబడికయంతయు బాగుగనేయున్నది కాని రాజధాని విషయములో పశ్చిమాంధ్రులు ఉదారభావమును ప్రకటింపవలయును. "ఒకతూరి చూచినంతనే వంగభూమియంతయు ప్రత్యక్షమైనట్లు మనము నిర్ణయింపబోవు ఆంధ్రరాజధాని, ఆంధ్రభూమినంతను ఆకర్షించు కేంద్రనగరముగా నుండవలయును అది విజయవాడయేనని నిష్పాక్షికముగ చెప్పవచ్చును నిజాంరాజ్యములోని తెలంగాణము ౪౦ వేల చ॥మైళ్ల విస్తీర్ణము, ఎనిమిది జిల్లాలు కలిగి ౭౫ లక్షలాంధ్రజన సంఖ్యతోయున్నది, వారికిగూడ ఆంధ్రరాజధాని అందుబాటులో యుండవలసిన ఆవశ్యకత యున్నది. రాజకీయ దూరదృష్టి పశ్చిమాంధ్రులకు యుండి తీరవలయును.

ఆంధ్రరాష్ట్రము యొక్క ఉత్తర సరిహద్దు నిర్ణయములో ఓ ఘర్షణ చాల లాభించినది. ఆ ఘర్షణ అన్యాయము జరిగినది. బహుకాలం ఆంధ్రుల ఏలుబడిలోనుండు చింతపురం పట్టణము, పర్లాకిమిడి తాలూకా భాగము, జయపురసంస్థానము (మొత్తము ౨౦౧ వేల చదరపు మైళ్లు, మూడు లక్షలాంధ్రులు) ఒరిస్సా రాష్ట్రములోనికి పోయినవి. ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సందర్భములో వాటిని తిరిగి సంపాదించుటకై యత్నము గావింపవలయును, జి. పి. చాందా జిల్లాకిరంచగాలూకా కేవలము తెలుగుమాట్లాడు ప్రదేశము. దానిని మన తూర్పుగోదావరి జిల్లాలో కలుపవలయును. చెంగల్పట్టుజిల్లా తిరువళ్లూరు తాలూకా కర్విపాడు అను ముప్పది నలుబది గ్రామములు పూర్తిగా తెలుగుమాట్లాడునవి. వాటిని నెల్లూరు లేక చిత్తూరుజిల్లాలో కలుపవలసియున్నది. మద్రాసునగరములో ఆంధ్రులసంఖ్య చాలయున్నది. వాటిని జాగ్రత్తయైన రాజనీతితో నిలబెట్టుకోవలయును. సేలంజిల్లా హోసూరుతాలూకా ఒకలక్ష ఆంధ్రజనసంఖ్య గలిగిన తెలుగుప్రాంతము. వారు చిత్తూరుజిల్లాలో చేరుటకై యత్నములు చేయుచున్నారు. బళ్ళారినగరము తమకని కన్నాటకులు వాదావిడి చేయుచున్నారు. బళ్ళారిలో ఆంధ్రసంఖ్య హెచ్చు. తెలుగువారు పట్టుదలతో బళ్ళారిని నిలబెట్టుకొను టవసరము. ఆంధ్రరాష్ట్ర సరిహద్దులనుగురించి ఆంధ్రమహాసభవారు ప్రత్యేకశ్రద్ధ వహింపవలెను.

ఆంధ్రరాష్ట్రమునకు వెలుపలనున్న ఒకకోటికి మించిన తెలుగువారిని రాష్ట్రేతరాంధ్రులందురు. రాష్ట్రేతరులలో నిజాంరాష్ట్రాంధ్రులు వారి ఆంధ్రోద్యమమును అధికముగా బలపరచుకొనుచున్నారు. పదిన్నరలక్షలాంధ్రులను రెండు తెలుగుజిల్లాలుయున్న మైసూరు రాజ్యములో నేను ఆంధ్రోద్యమమును ప్రారంభించుచున్నాను. ముప్పదిలక్షల దక్షిణాంధ్రుల భాషాభివృద్ధికొరకు శ్రీ పాదు వరదరాజులు పంతులుగారు తిరునల్వేలినుండి ప్రచారము గావించుచున్నారు. వీరుగాక బర్మా బొంబాయి, ఢిల్లీ, కాశి, అల్మోర, అలహాబాదు కలకత్తా, ఖర్గపురము మున్నగుచోట్ల ఆంధ్రులకు ప్రత్యేక ప్రత్యేక సమస్యలున్నవి. ఆంధ్రమహాసభా స్థాయిసంఘము ప్రతి రాష్ట్రేతరాంధ్రసంఘముతోను సంబంధము పెట్టుకొనుట ముఖ్యము.

ఆంధ్రభాషాపరీక్ష అవసరమని నేనొక సంవత్సరమునుండి యోచన చేయుచున్నాను. ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు సమానసిద్ధాంతము ఆంధ్రభాష సర్వతో ముఖాభివృద్ధిని పొంది రాజకీయాదివ్యవహారములు ఆంధ్రములో జరుగుటకును ఆంధ్రసాహిత్యములో జనసామాన్యము నకు ప్రావీణ్యము కలుగుటకు సరళభాషా పరీక్షలవసరము. స్థాయిసంఘమువారు యీవిధానమును స్వీకరింతురని నమ్మెదను.

ఆంధ్రరాష్ట్ర మేజరు ప్రాజెక్టులలో తుంగభద్రా, కృష్ణా, సంగమేశ్వరములున్నవి. చిరకాలము ఆలోచనలోనున్న తుంగభద్రనే మొదట ప్రారంభింపవలెను గదా కాని తమిళమంత్రులు తుంగభద్రకన్న ముందుగా కోయంబత్తూరుజిల్లా "లోయర్ భవాని" ప్రాజెక్టునే ప్రారంభింతురని వార్తయున్నది. రైతుసంఘములవలె నిరంతరమైనట్టియు పటిష్టమైనట్టియు ఆందోళన చేయుటకై ప్రజాసంఘము ఆంధ్రమహాసభ కనుబంధముగా నుండవలెను. సర్వ్యాంధ్ర జలోద్యమ దక్షిణ దేశములోను తుంగభద్రను గూర్చి ప్రజాప్రబోధ మొనరించి ప్రభుత్వమును ఒత్తిడి చేయవలెను. "మ్యాగ్నాకార్టా" యన్నట్లు ఈసంవత్సరము తుంగభద్రా వదీపుష్కరము. ఈ పుష్కరసంవత్సరములోపల తుంగభద్రా ప్రాజెక్టు ప్రారంభమగునటుల ఆంధ్రులు పూనుకొనగలరా?

ఆంధ్ర కాంగ్రెసురాష్ట్రము ౧౯౧౭ లో ఏర్పడినది. ౧౯౨౦—౨౧ లో మిగతా (కాంగ్రెసు) భాషారాష్ట్రము లుద్భవిల్లినవి. ఎప్పటికప్పుడు కాంగ్రెసు భాషాప్రయుక్త రాష్ట్ర సిద్ధాంతమును సమర్థించుచునే వచ్చినది గతసంవత్సరము కలకత్తాలో అఖిలభారత కాంగ్రెసుసంఘము ఆంధ్ర కర్ణాట రాష్ట్రములవసరమని తీర్మానించినది. ఈతీర్మానమునుబట్టి ఆంధ్రమంత్రులు ఆంధ్రరాష్ట్రమునుగురించి ప్రస్తావన చేయుటకే సాహసము లేకపోయినది. కాంగ్రెసుతీర్మానమిట్లుండగా మన ప్రధానమంత్రి శ్రీ. రాజగోపాలాచారిగారు "నా అంతరాత్మకు తోచినట్లు చేసెదను" నటులేక ఆంధ్రుల సహనమును గోల్పోవజేయుచున్నది.

ఇది ఇట్లుండ యీమధ్య కొమిల్లా రాజకీయ మహాసభలో తమిళ రాష్ట్రతీర్మానమువచ్చియుండెను. మొన్న నే తిరుచునాపల్లి తమిళులసభలో ప్రత్యేక తమిళరాష్ట్రము కావలెనని తీర్మానించియుండిరి. డాక్టరు పట్టాభిగారు కొచ్చిలో సంచారముచేసి తిరువాన్కూరు, కొచ్చి మలబారులకు ప్రత్యేక ఉపసమాఖ్య (Sub fedaration) నేర్పరచి సంయుక్త కేరళరాష్ట్రమును సృష్టిచేయవచ్చునని చెప్పిరి పట్టాభిగారిది చాల గంభీరమైన రాజనీతి. ఉపదేశముగా చెప్పవలెను.

ఆంధ్రులు యిరువదిసంవత్సరములతోబాటు తమ రాష్ట్రసమస్యను ఓపికతో ప్రక్కకుబెట్టి కాంగ్రెసుసమస్యలకై పాటుబడిరి. గొప్పత్యాగములను చేసిరి. రాష్ట్రవిషయములో యింక ఒక్క క్షణమైనను విరీక్షింపజాలరు ఇంతవరకు మనము స్వరాజ్యమునకు ఆంధ్రరాష్ట్రముతర్వాత అని పనిచేసితిరి. ఇప్పుడు ఆంధ్రులకు రాష్ట్రసంపాదనము ప్రధానకర్తవ్యము. అందులకై కేంద్రప్రయత్నముచేసి సైనసంపాదించితీరవలయు ఆంధ్రులప్రజ్ఞలు చాల గొప్పవికాని కేంద్రీకృతకార్యదీక్ష కావలెను. ఆంధ్రరాష్ట్రము సిద్ధించినపుడే నిజమైన ఆంధ్రవ్యక్తిత్వ ప్రకటనమని ఎన్నవలెను.

—

సంపూర్ణస్వాతంత్ర్య సంపాదనకు భారతదేశ దృఢనిశ్చయము

దేశమందంతట స్వాతంత్ర్యదిన మహోత్సవములు

బోసుగారి బ్రిటన్ హెచ్చరిక

౨౬ వ జనవరి తేదిన భారతదేశమునందంతట కొలకొనది బహిరంగసభలద్వారా సంపూర్ణ స్వాతంత్ర్యసంపాదనకై దీక్షాకంకణములు ధరింపబడినవి. స్థలాంతరమున ప్రకటింపబడిన స్వాతంత్ర్యదీక్ష మహాసభలలో పడేశ మూలాల గోపాలము వరకు గైకొనబడినది.

ఊరేగింపులు, బహిరంగసభలు, ప్రార్థనలు జాతీయపతాక ప్రతిష్ఠాపనలు యీ మహోదిన పోత్సవసందర్భమున జరుగుటయేగాక ప్రజా సంస్థలకు పిలవొసగబడినది.

కాంగ్రెసు మహాసభాధ్యక్షులగు పండిత జవాహర్లాలు నెహ్రూగారు, ఎన్నుకోబడిన మహాసభాధ్యక్షుడగు బాబు సుభాష చంద్ర బోసుగారలు దేశము సంపూర్ణ స్వాతంత్ర్యము బడయుటకు దీక్షవహించినదని తెలుపుచు అవసరముగా యీ యుద్ధము దేశయులందు విరోధభావములు పెంపొందింపబడునని బ్రిటన్ దేశమును హెచ్చరించిరి.

నేటి కాల పరిస్థితులు భారతదేశమునకు బ్రిటిషు సామ్రాజ్యరూపమున అసంభవమని విశదపరచుచున్నవి. కాబట్టి వారు తమ మేలు కోరినయెడల సంపూర్ణ స్వరాజ్యము, స్వాతంత్ర్యమొసగుట యుక్తమని బోసుగారు నుడివిరి.

రైళ్లరాకపోకలు

H. E. H. ది నైజామ్స్ స్టేటు రైల్వే (పెద్దలైను)

చేరుట

	సికింద్రాబాదు. (బి.జి.) గం.ని.	హైద్రాబాదు. గం.ని.
నం. 11 ఖాజీపేట-హైద్రాబాద బి.జి. ప్యాసింజరు	6-26...	7-1 (బి)
నం. 2 వాడీ-బెజవాడ ప్యాసింజరు	7 52...	8-26
నం. 1 బెజవాడ హైద్రాబాద ప్యాసింజరు	15-0...	15-41 (ఎ)
నం. 10 పల్లి విజయవాడ-సికింద్రాబాద ప్యాసింజరు	20-30...	20-1

వెళ్లుట

నం. 9 సికింద్రాబాద-పల్లి విజయవాడ ప్యాసింజరు	7-20...	7-56
నం. 2 వాడీ-బెజవాడ ప్యాసింజరు	8-46...	8--9
నం. 12 హైద్రాబాద బి.జి.-ఖాజీపేట ప్యాసింజరు	19-45.	19-4 (బి)
నం. 1 సికింద్రాబాద-వాడీ ప్యాసింజరు	17-20..	17-55 (బి)

(చిన్నలైను)

చేరుట

	సికింద్రాబాదు (ఎ.జి.) గం.ని	హైద్రాబాదు గం.ని.
నం. 31 మన్మాడ్-హైద్రాబాద యం.జి. ప్యాసింజరు	6-50...	7-34
నం. 35 ద్రోణాచలం-సికింద్రాబాద-ప్యాసింజరు	16-50...	16-18
నం. 33 మన్మాడ్-హైద్రాబాద ఎం.జి. ప్యాసింజరు	20-41...	21-10

వెళ్లుట

నం. 34 హైద్రాబాద ఎం.జి. మన్మాడ్ ప్యాసింజరు	7-33...	6-50
నం. 36 సికింద్రాబాద-ద్రోణాచలం ప్యాసింజరు	7-0...	7-24
నం. 32 హైద్రాబాద-యం.జి. మన్మాడ్ ప్యాసింజరు	20-0...	19-6

నోటు:— (ఎ) హైద్రాబాద బి.జి. రేటు పిదప సికింద్రాబాదకు వచ్చును. తిరిగి సికింద్రాబాద నుండి 17-20 గంటలకు వాడికి బయలుదేరును.

(బి) ఈబండ్లు ఖాజీపేటలో మద్రాసు మెయిలు, ఢిల్లీ (గ్రాండుట్రంక్) యెక్స్ప్రెస్ బండ్లలో, వార్ధా బెజవాడమధ్యగల మిక్సెడ్ బండ్లలో కలుపును.

గోలకొండపత్రిక

ఈశ్వర నామ సం॥ర పుష్య బ॥ ౧౪

సోమ వారము

ప్రధానాశయ విరుద్ధము

ఆంధ్రమహాసభాంతర్గతమైన అభివృద్ధిపక్షము "ప్రజలకును ప్రభుత్వమునకును మధ్య సాహచర్యాభివృద్ధి" మార్గములను సూచించు అభిప్రాయములను, సూచనలను," విశదపరచుకొనుటకు పూనుకొనువని మేమనుకొని యుండలేదు. అనుకొననిది జరిగినందులకు సంతసము. కాని బుద్ధిపూర్వకమైన దోష మొకటి దానిలో లేకుండిన మేము విచారపడక యుందుము.

"ఒకవేళ మహమ్మదీయులు ప్రత్యేకనియోజక వర్గములే కోరినచో దానికిని సంసిద్ధులుగా నున్నాము." అని స్పష్టముగా సూచింపబడినది. మేమీరకపు ప్రత్యేకనియోజక వర్గపద్ధతి, మత వైషమ్య అనహానములకు మార్గదర్శియగుచుండుటవలన, దేశాభివృద్ధికి యరిష్టదాయకమనుట నిశ్చయమని భావించుచున్నాము. బ్రిటిషు ఇండియాలో పూర్వము ఈ విధము మతములు, కులములు, తెగలనుబట్టి నియోజకవర్గములను ప్రత్యేకించుటను గూర్చి మాంటేగూ, చెమ్సుఫోర్డుగారలు దీర్ఘవిచారణానంతర మిట్లు నిష్కర్షగా విశదపరచిరి.

అయినను, కులమతభేదములాధారముగ ప్రవర్తించుపద్ధతి (కమ్యూనల్ సిస్టము) ఏమాత్రము సామాన్యముగ వ్యాపింప జేసినను, ఇంకను ఎక్కువ ఆశలను రేపుటయేగాక, ఎన్నివిధముల ఆలోచించి చూచినను, దేనియందు మాత్రమే బాధ్యతాయుత ప్రభుత్వముయొక్క ప్రేళ్లు పాతుకొనగలవో, అట్టి జాతీయాధారముపై (National Basis) ప్రతినిధుల ఏర్పాటు వృద్ధిజెందుటకు అది ప్రాణాంతకముగ నుండగలదనిపించుచున్నది."

ఇట్టి అభిప్రాయమునకు విరుద్ధముగ, బ్రిటిషు యిండియాలో కమ్యూనల్ సిస్టము అవలంబింప బడినది. దాని తర్వాత నేటి వరకుగల చరిత్రమంతయు, చెమ్సుఫోర్డుగారల వచనముల సత్యమును సంపూర్ణముగ నిరూపించినది.

ఇట్టిస్థితిలో, అభివృద్ధి పక్షమువారు ఒకవంక "బాధ్యతాయుత ప్రభుత్వము కోరుచు ఇంకొకవంక దానితో కమ్యూనల్ సిస్టమును జోడించుటకు ఎప్పటికైనను సంసిద్ధులగుట, ఎప్పటికైనను తమ ప్రధానాశయముగు "బాధ్యతాయుత ప్రభుత్వము"యొక్క గొంతుకోయుటకు సంసిద్ధులగుటయే యని స్పష్టమగు చుండుటలేదా?

ఈ ప్రత్యేక నియోజక వర్గములను ఒక్క మహమ్మదీయులకేగాక వాటి నింకెవరు "అల్పసంఖ్యాకు"లందరికిని ఇచ్చుటకు అభివృద్ధిపక్షము సంసిద్ధత జూపినది. "అల్పసంఖ్యాకు" లనగా మేము మొదట కమ్యూనల్ సిస్టం అగునని అర్థముచేసికొనక సంతోషించితిమి. కాని తుదను "అల్పసంఖ్యాకులగుసిక్కులు, క్రైస్తవులు, జైనులు, బౌద్ధులు మొదలగువారి" అనుటచే మతవిభాగాధారమును అభివృద్ధి పక్షమువారు మనస్సులో నుంచుకొని రనియే తేలుచున్నది.

చేయబడిన సూచనలమధ్య తమకు సంయుక్త నియోజక వర్గములు సమ్మతములని ఒప్పుకొనియు తుదకు ప్రత్యేక నియోజకవర్గములకు సంసిద్ధత జూపుట అభివృద్ధిపక్షము యొక్క హృదయదౌర్బల్యమును సూచించుచున్నది. ముఖ్యసిద్ధాంతమునకును, ప్రధానాశయమునకును భంగకరమైన ఇట్టి హృదయదౌర్బల్యముతో అభివృద్ధి పక్షము వారేగాని మరేపక్షమువారేగాని అభివృద్ధినిసాధించుట గొప్ప అనుమానము.

ఉన్మత్తాశ్రమ పరిపాలన నివేదిక, ౧౩౪౫ ఫ.

పైశీర్షికనుజూచి మన రాష్ట్రమున నొక గొప్ప ఉన్మత్తాశ్రమ మున్నటుల పాఠకులు భావించవచ్చును. కాని, వాస్తవముగ మనరాష్ట్రమందు అట్టి పదమునకు అర్హమైనది లేదు. ఇపుడు పేర్కొనబడునట్టిది సెంట్రల్ జెయిలు (కేంద్రకారాగారము) యొక్క ఆవరణలో నుండు ఒక చిన్న ఆసుపత్రి. దీని పరిపాలన న్యాయముగా వైద్యశాఖ క్రింద నుండవలసినది. కాని ఇపుడు అది జిల్లాపోలీసుశాఖ అధిపతి యొక్క అధికార వ్యవస్థకు లోబడి యున్నది. ప్రస్తుత నివేదిక సంవత్సరమందు ఆయాధిపత్యము వహించిన యస్. టి. హాలిన్సు గారు నివేదికలో "నాపూర్వ నివేదికలో చెప్పినట్లు, ఉన్మత్తుల నివాసమునకై ఇపుడు చేయబడియున్న ఏర్పాటులు దానిపరిపాలనకు స్థిరావమానకరములు." అని అనుచున్నారు. పరిపాలన బాధ్యత వహించినవారికే ఇట్లనిపించుచుండ ఇతరుల కింకెట్లనిపించవలెను? కాని అదృష్టవశమున, వైద్యశాఖాధిపతిగారి సూచనపై ప్రభుత్వమువారు ప్రత్యేకమానసిక చికిత్సాశ్రమము నొకదానిని మంచి నవీన పద్ధతులతో ఏర్పాటు చేయుట కంగీకరించినారని తెలియుచుండుటచే, హాలిన్సుగారు వగచిన లోపము త్వరలో తొలగిపోగలదని మేము సంతోషించుచున్నాము. క్రొత్తవగు మానసిక వ్యాధిచికిత్సాశాలల ఏర్పాటు చేయబడినపుడు దాని పరిపాలన వ్యవస్థ వైద్యశాఖక్రింద ఏర్పాటు చేయబడునని నమ్ముచున్నాము.

నివేదికసంవత్సర ప్రారంభమున ఉన్మత్తాశ్రమమందు ౩౫౪ మంది ఉన్మత్తులుండిరి. సంవత్సరములో క్రొత్తగా ౨౩ మంది చేర్చుకొనబడిరి. అందు ౧౩౩ మందికి నెమ్మదియాయెను. ౩౬ మంది వారల బంధువుల కిచ్చివేయబడిరి. ౪౧ మంది నానా వ్యాధులచే మరణించిరి. ఇట్లు సంవత్సరాంతమునకు ౩౭ మంది వైద్యశాలలో మిగిలిరి. నివేదన సంవత్సరమందు ఆశ్రమములో చికిత్సపొందుటకు వచ్చినవారి సంఖ్య ౧౩౪౪ ఫ. లో ౧౧౧ నుండి ౨౨౩ కును, నయమైనవారల సంఖ్య ౧౩౪౪ ఫ. లో ౧౦౦ నుండి ౧౩౩ కును హెచ్చుటయు, మరణముల సంఖ్య ౪౨ నుండి ౪౧ కి పడుటయు గమనించదగినవి. మరణించినవారలలో అత్యధిక సంఖ్యాకులు (౧౪ మంది) అతిసారము (డయేరియా) చే మరణించిరి. దీనినిగూర్చి నివేదికయందు ఇట్లు చెప్పబడినది. "ఉన్మత్తులు ... ... అననుకూల పరిస్థితులలో నుండుటచే వారలయందు అతిసారమును అరికట్టుట చాలకష్టము."

నివేదనసంవత్సరమందు చేర్చుకొనబడిన ఉన్మత్తులలో ౧౯ మంది పురుషులు, ఒక స్త్రీయు నేరములుచేసిన వారలు. సంవత్సర ప్రారంభమందుండిన వారలలో ౭౮ మంది పురుషులు, ఇద్దరు స్త్రీలు నేరములుచేసిన వారలు. వయస్సు వివరములనుబట్టి చూచినపుడు ౨౦ ఏండ్లు ౪౦ ఏండ్లకు మధ్యనున్న వారల సంఖ్యయే చాల ఎక్కువగ నుండుట గమనించదగినది. వారల సంఖ్య నివేదనవత్సరమందు ౧౭౧ అయియుండ ౨౦ ఏండ్ల వయస్సుగలవారల సంఖ్య ౨౨ యు, ౪౦ ఏండ్లకును ౬౦ ఏండ్లకును మధ్యనుండువారల సంఖ్య ౨౦ అయి యుండెను దీనియర్థము విచారించ దగినది.

వృత్తుల విభేదములను చూచుచో, అందరికంటె ఎక్కువసంఖ్య కూలినాలిచేసికొని బ్రతుకుచున్నవారలనుండి వచ్చుచున్నది. ౧౦౪ మంది అట్టివారు నివేదికలో చెప్పబడినారు. ఈ సంఖ్య తర్వాత ౨౫ ప్రభుత్వోద్యోగులు, ౨౧ ఇంటిపనులు, ౧౮ మంది నిరుద్యోగులు. ప్రతిశతి ఎనిమిది తొమ్మిదిమంది నిరుద్యోగులనుండి ఉన్మత్తులలోనికి చేరుచున్నారు.

నివేదికతో, మదరాసు ప్రభుత్వమువారి పిచ్చివారల అనుపత్రిని గూర్చిన నివేదికలో తెలుపునట్లు, ఆస్పత్రిలో చేర్చుకొనబడిన వారలకు ఏఏ కారణములచే పిచ్చిపట్టియుండెనో సూచించిన బాగుండునని అపేక్షించుచున్నాము. నివేదన సంవత్సరమందు ఖర్చు, రోగుల సంఖ్య హెచ్చుటచే, ౩౩౭౩౫-౨-౪ లనుండి రూ ౩౭౦౬౫-౧-౬ లకు హెచ్చుట శీఘ్రముగ పక్కా-మానసికరోగ చికిత్సాలయ నిర్మాణావసరమును చూపుచున్నది.

బొంబాయిలో శిస్తు బరాయిందా పద్ధతి

బొంబాయి ప్రభుత్వమువారి ప్రకటన

బొంబాయి జన ౨౫ పైరులు పండిన ప్రదేశములలో భూమిశిస్తు బరాయిందాచేయు అధికారము కలెక్టరు (కాలుక్టాయు) వహించు వానిలో నొకటి. బరాయిందాచేయుటను విచక్షణచే గలదు. ప్రస్తుతము పైరు పండుటవలన లేక అంతకు పూర్వము పండిన ప్రదేశముల కేర్పరుపబడిన నియమముల ననుసరించి బరాయిందా చేయబడును. పంట నాలుగణాలకు మించి అను అణాలకు లోపించకుండిన సగము శిస్తు, నాలుగణాలు లేక అంతకు తగ్గియున్న పూర్తిశిస్తు బరాయిందా చేయబడును. పంట పదిరెండణాలకు కుండిన మంచిపంటగా, ఆరణాలపంట సగము పంటగా భావింపబడును.

నాట్యకళా పోటీ ప్రదర్శనములు

ని. రా. ఆంధ్ర యువజనసంఘ కార్యదర్శిగారికి

అర్యా,

తాము ప్రచురపరచిన "హైదరాబాదు రాష్ట్ర ఆంధ్ర నాట్యకళాపరిషత్తు" అను కరపత్రమును చూచుటకు కలిగినది. నాట్యకళోద్ధరణకై మీరు చేయబూనిన యుద్యమము మిక్కిలి శ్లాఘనీయము.

పోటీ ప్రదర్శనముల నేర్పాటుచేయు సందర్భమున, ఎచ్చటనైనను యుండినను, ఒక నాటకమును వివిధ సమాజములవారిచే ఒక్కొక్క రాత్రియందు ప్రత్యేక ప్రత్యేక ముగా ప్రదర్శింపజేసి, సూత్రధారుల యొక్కయు, సంగీతమునకు సామాజికుల యొక్కయు ప్రాచీత్యము, పాత్రాభావ ప్రకటనల శ్రేష్ఠత్వము నిశ్చయించి, నటులను, పారితోషికము గా వాట్యకళను పురికొలిపి గౌరవించుట ఆచారమైయున్నది అట్టిపద్ధతులతో జరుగు ప్రదర్శనములకే పోటీ ప్రదర్శనములని వాడుదురు.

అదిగాక యుంతకును నాటక రచయితలకు, రెండు గంటలలోనే ప్రదర్శనములు పూర్తియగు నాటకములరచించి నాటక ప్రపంచమున కర్పించవలయు నని పత్రికలో ఇట్టి ప్రకటన పంపుచున్నారు. నాటకములు సుమారు నాలుగైదుగంటల కాలమైననేనిదే ప్రదర్శనములు పూర్తియగుటలేదు! మీ నియమము ప్రకారము ౨ గంటలకే పూర్తికావలయున్న రసరంగములను కొన్ని గ్రంథకర్తల ముఖ్యోద్దేశములను లోపింపచేయుటతో, మిగిలిన కొలది రంగములలోను, నాయికానాయకుల రంగములకు ప్రాముఖ్యతను కలుగజేయుటతో, భావ ప్రకటనల కవకాశము లేకపోవుటతో, లేక కథాసందర్భమున కడ్డుగట్టు చేయుట మొదలగు వ్యవహారముల కవకాశము కల్పింపబడిన అవసరమునిచ్చితిరి. ఏతో కొన్ని ప్రహసనములుతప్ప రెండుగంటలకాలములో పూర్తియగు నాటకములు ప్రస్తుతము లేవనిన నతిశయోక్తి కాదు. ఇట్టి నాటకముల సృష్టికి గ్రంథకర్తలలో కొంత ప్రబోధము మున్ముందు కలుగకపోదు, తదుపరి యీ నియమమునకు కావలసిన నటులు ప్రేక్షకులు కృతకృత్యులై యుండెడివారని నా నమ్మకము.

ఇట్టి సందర్భముల మధ్య పోటీ ప్రదర్శనము గాక, పరిషత్తువారు అభిలషించిన యుద్యమమునకు సహాయకారి ప్రదర్శనముగా "కుకాంతా" నాటకమునే అందువచ్చు నిక్షేపమును పరిషత్తువారికొసంగి యీ విధముగా మా సామాజికులకు నాట్యకళాగౌరవమును నిలుపుకొనుటకు దలంచియుంటిమి.

పరిషత్సభా కార్యక్రమములు నిర్విఘ్నముగా కొనసాగుటకై జగదీశ్వరుని ప్రార్థించుచున్నాము.

ములుగు బుచ్చయ్య

గిర్దావరు, పటేలు, పట్వారీ యిద్దరు రైతుల ప్రతినిధులుగల సంఘమునుబట్టి పంటయొక్క వెందటి ఆంచనా లేక ఆన్నెవారి జరుపబడును. రైతు ప్రతినిధులిద్దరు యెన్నుకొనబడుదురు.

గాసవానుసారము గ్రామపంచాయతీ సంఘములు స్థాపితములైయుండు గ్రామములలో ఆన్నెవారి లేక అంచనా సంఘమునకు యిద్దరు రైతుప్రతినిధులు ఆసంస్థవలన ఎన్నుకొనబడుదురు. ఇతర గ్రామములలో అనగా గ్రామ పంచాయతీసంఘము లేని ప్రదేశములలో రైతుల తమనుండి పదిమంది రైతులు ఎన్నుకొనగా గిర్దావరుగారు పదిమందిలో యిద్దరిని నియోజించుదురు.

ఇటుల యేర్పడిన సంఘము గ్రామమందలి ముఖ్యపైరుల ఆన్నెవారి అంచనాజేయును. వీరి అభిప్రాయము లేక అభిప్రాయములు గిర్దావరు మామ్లతదారు గారికి తెలుప వారు పైరుల స్థితిగతులు ప్రకటించి ఆక్షేపణల కవకాశమొసగుదురు. ఆక్షేపణానంతరము మామ్లతదారు తమ నిర్ణితాభిప్రాయము ప్రకటించును కలెక్టరు అవసరమున్నచోనివి విశదపరచుచు మామ్లతదారి అభిప్రాయము మార్పుచేయును.

పూర్వ స్వరాజ్య సంపాదనకు 'స్వాతంత్ర్య దీక్ష'

మా అభివృద్ధికి పరిపూర్ణావకాశము లేర్పడుటకు, మా స్వీయకృషి ఫలమును భవించు సంపూర్ణ స్వాతంత్ర్యముండుటకు, మా జీవితావసరములకు యితర ప్రజలవలెనే భారతీయ ప్రజల పరాధీన రాహిత్య సత్యమును మేము సంపూర్ణముగా విశ్వసించుచున్నాము.

ఏ ప్రభుత్వమైన ప్రజల యీ సత్యముల లోపింపజేసిన, వానిని అణచివేసిన, ప్రజలకు దానిని మార్చుటకు, నిర్మూలమొనర్చుటకు సత్వముండునని మేము విశ్వసించుచున్నాము.

భారతదేశములో బ్రిటిషు ప్రభుత్వము భారతీయప్రజలకు వారి స్వాతంత్ర్యము లోపింపజేయుటయే గాక, జనసామాన్యపు దోపిడిపై ఆధారపడుచుని భారతవర్షము నార్థికముగ, రాజకీయముగ, సంస్కృతి అధ్యాత్మికముగ సర్వనాశన మొనరించినది.

కాబట్టి భారతవర్షము బ్రిటిషు సంబంధము త్యజించుకొని పూర్ణస్వరాజ్యము లేక సంపూర్ణస్వాతంత్ర్యము పొందవలయునని మేము నమ్ముచున్నాము.

మన స్వాతంత్ర్య సంపాదనకు మిగుల ఫలదాయకమగు మార్గము శాంతియుతము ద్వారా కాదని మేము గ్రహించుచున్నాము, భారత వర్షము శాంతియుతము, శాసనబద్ధ మార్గములవలన బలము, స్వశక్తి విశ్వాసము బడసి స్వరాజ్య పథమునందు బహుదూరమునరిగినది, ఈ మార్గముల ననుసరించియే మన దేశము స్వాతంత్ర్యము సంపాదించగలదు.

భారత స్వాతంత్ర్యమునకు మేము మరొకమారు బద్ధులమగుచున్నాము. పూర్ణ స్వరాజ్యము సిద్ధించువరకు స్వాతంత్ర్య సమరమును కార్యస్వరహితముగా జరుపుటకు పవిత్రముగా దీక్షాబద్ధులమగుచున్నాము.

సరిహద్దులో అపూర్వ దృశ్యము

బన్ను, జన ౨౬

స్వాతంత్ర్యదిన మహోత్సవ మతివైభవముగా జరుపుటకుగాను ౨౬-జనవరి ఉదయము గం ౧౦ లకు జాతీయ మహాసభాధ్యక్షులగు పండిత జవహర్లాలు నెహ్రూగారిచేత భారతవర్షపు వశ్చిమోత్తరప్రాంతమునందు జాతీయపతాకము ప్రతిష్ఠింపబడినది.

బన్నుయందలి గాంధిచౌకునందు పండితులు, రెడ్ షర్టు సేవకులు జాతీయగీతములు పాడుచుండ, జాతీయపతాకము ప్రతిష్ఠించినప్పటి దృశ్యము. పతాకమునకు స్థాపింపబడిన ౬౦ అడుగుల ధ్వజము నిజముగా రమ్యమైయుండెను.

కొలకొలది సరిహద్దుప్రాంతముల అభినందనముల నెహ్రూ, అబ్దుల్ గఫార్ ఖాన్ గారలు స్వీకరించిరి.

దేశమందలి అన్నిప్రజల అమూల్య త్యాగము జాతీయపతాకమునందు మూర్తీభవించియున్నవి. జాతీయస్వాతంత్ర్యము, దేశమందలి వివిధ వర్గములవారి ఐకమత్యమునకే పతాకచిహ్నము. ఇది భారత గౌరవము, ఆత్మగౌరవమునకు మూలము.

సరిహద్దు గాంధిగారు స్వాతంత్ర్యదీక్ష పత్రమును పుష్టు భాషయందు చదువ ప్రజలందరు నుడివిరి.

"భారత ప్రజలందరికి కాంగ్రెసు మాత్రమే ప్రతినిధిసంస్థ, అన్నిలక్షల ప్రజల త్యాగము దీనియందు లీనమైయున్నది. హిందువులకు, మున్లిములకు, సిక్కుల కిదియొక స్వాతంత్ర్య సందేశము" అని గఫార్ఖాన్ గారు ప్రజలనుద్బోధించిరి.

తిరువాన్కూరు దేవాలయ ప్రవేశ ప్రకటన

దాని అంతరార్థము

సర్. సీ. పి. రామస్వామయ్యర్ గారు

హిందూమతముయొక్క పురాణి బలపరచు నది గాదు ఆచరణ సాధ్యములైన పరమతసహనము, దేశకాలపరిస్థితులనుగుణ ప్రవృత్తి అనుదాని యాదర్శములను నిరూపించుచున్నదియని తలచబడిన రాజప్రకటనను నొకదానిని ఘనతవహించిన తిరువాన్కూరు మహారాజా గారు వేసి పండ్రెండు నెలలు దాటినవి. పరమత సహనమునే నివారలు పెట్టు బాధలు విజృంభణదశలో నున్న కాలమందు కొందరు పారసీకులువచ్చిన దశాబ్దలో నివాసము నేర్పరచుకొనిరి. హిందు రాజు లగు జగదేవ జయరాణావారలకు సంరక్షణము వారలకు ప్రత్యేకములైన అధికారపత్రికముల నిచ్చెను, ప్రత్యేకములైన హక్కులనిచ్చెను. నేటి పార్సీలస్థితిని, వారల ఐశ్వర్యములకును, వారల ప్రాముఖ్యమునకును ఆ ఉదారహృదయులను హిందుప్రభుకే మూలము. విదేశులు తరుమ బడుచు వారిని చేసి దోచుకొనినతర్వాత, అక్కడి యూదులు అక్కడినుండి పారిపోయి మలబారునకు చేరిరి. అక్కడ విదేశీయులకు ప్రభువులు వారలకు హక్కులను, గౌరవములను ఒసగిరి. క్రీ. శ. ౪ వ శతాబ్దిలో అసియామైనరులో క్రైస్తవులలో నొక తెగవారికిని మరియొక తెగవారికిని విభేదములు పొడసూపినపుడు ప్రాచీన సిరియా క్రైస్తవులకు తిరువాన్కూరులో ఆతిథ్యమొసగి సత్కరించిరి. నేడు తిరువాన్కూరు సంస్థానములో వివిధ క్రైస్తవశాఖలకుచెందిన బిషపులు, ఆర్చి బిషపులు అనేకులున్నారు. క్యాథలిక్కులు, ఆర్మీనియనులు, ప్రొటెస్టెంటులు, ఇంకను అనేకులు క్రైస్తవశాఖలవారుగలరు. నేడు తిరువాన్కూరులో ౧౯౦౦ ప్రభుత్వదేవాలయములును, ౨౦౦౦ ప్రభుత్వపు పర్యవేక్షణగలవు ఇవిగాక యూదుల ప్రార్థనా సమాజములును, ముసల్మానుల మసీదులును, ఇతర ప్రార్థనా స్థలములును గలవు. ఈ అంశములనుబట్టి భారతదేశమందు హిందువులు వివేకముతో సమాదరభావము నెట్లుచూపిరో తెలియగలదు.

విభేదములు

కాని హిందువుల భారతదేశము కాలక్రమమున విభేదములకు, యుద్ధములకును కోటయయ్యెను. ఇది అస్పృశ్యత, మూఢత ఆచారములచే కలుషితములాయెను. వర్ణముయొక్క మూలమేదియైనను అవర్ణవిభాగముయొక్క అంతరార్థము పైపూతలచే మాటుపడిపోయెను. "ఎవడు, అన్నిరంగములకును సకలవర్ణములకును నతీతుడై, ఆత్మమాయచే అనేకవర్ణములను, అనేకములైన రంగులను కాలానుగుణముగ సృష్టించునో అపరమాత్మ" అని మనపూర్వులు శ్వేతాశ్వతరోపనిషత్తునందు చెప్పియున్నారు. ఈసత్యమును ఘోషించినతర్వాత, ఆ ఉపనిషత్తు ఏమి చెప్పుచున్నది? "సత్యమును గ్రహించగలుగుటకు, పరమాత్మ మనకు శుభబుద్ధిని, కులములయొక్కయు, తెగలయొక్కయు, భేదములయొక్కయు తత్త్వము నెరుగ గల్గుటకై ప్రసాదించుగాక!" ఈభేదములు కష్టకట్టుకొనిపోవలెనని మనపూర్వులు అనుకొనియుండలేదు.

ప్రాచీన హిందూమతము

భారతదేశమునందు హిందువులందు అవరణలోనున్న అంటరానితనము సమీపించకుండుట—ఈభావములు మానవత్వము, న్యాయము అనుభావములకును, హిందూమత మెల్లప్పుడును ఏ మూలసిద్ధాంతములకై నిలచియున్నదో వాటికినివిరుద్ధమైనవి మహారాజా గారి, పరతత్వమును ఎరింగినవారగుటచే, తమరాష్ట్రమందు నివసించిన యూదులకును, అమహమ్మదీయ విధురులకును కూడ సంరక్షణలగుటచే, వారి ప్రజలలో అస్పృశ్యులు ది మందికి హిందూమతము చుండవలసిన స్థానము ఇప్పించిన అనను ప్రకటించిరి. హిందూమతము అప్పుడప్పుడే ఏర్పడుచు, మారిన నిర్మాణముఖము చేయుచున్న కాలములో, ఇప్పుడు భారతాటుగా అనుకొనబడుచున్నట్లు, కేవల సూత్ర బాధితమైన మతముగ లేదండెను. క్షత్రియ వర్ణమునకుచెందిన జనకుడు బుద్ధియై ఉపనిషత్తుల ప్రశస్తిని, గంభీరార్థమునకును కారణమైవాడనిన, దానియర్థమేమి? జనకుడు క్షత్రియుడైనను, గొప్పగొప్ప బ్రాహ్మణ తత్వవేత్తలును, గురువులును జనకుని దగ్గరనుండి, అతనినుండి నేర్చుకొనిరి. సిద్ధార్థుడు రాజాధికార భోగముల నన్నిటినివదలి సన్యాసి యయ్యెనన్న, దాని యర్థమేమి? అతడు అవతారపురుషుడయ్యెను. హిందుమతము బౌద్ధమతమును తనలో అంతర్గతమొనరించుకొనుటకన్న హిందూమతము దేశకాలానుగుణముగ సాగునదియనుటకు మరే నిదర్శన ముండగలదు. హిందూమతమునీద బౌద్ధధర్మము అయొక్కయు సిద్ధాంతములయొక్కయు దెబ్బ లాగున్నది. చైతన్యుని గురించియు, రామానుజుని గురించియు, అందరిని కల్యాణలలో కలుపుకొను ఉత్సాహమును గురించియు, వారలు అన్నివర్ణములను ఒక గొప్పమతములో సోదరులనుగ చేర్చుకొనుటను గురించియు చరిత్ర ఏమనుచున్నది? వారల మతగ్రంథము లన్నియు దేశభాషలలోనయ్యముగ జీవింప చేయబడెను. రామానంద, కబీరు, నానక్ గారల ఉపదేశములు శాశ్వతముగనుండగలవు. హిందూమతచరిత్రను చదివినచో వివేకముగలవాడు దేశకాలానుకూలముగ సంస్కరించుట ఎట్లో దానిచరిత్ర తెలియును.

తిరువాన్కూరు మహారాజా గారు

సంఘావరణలు

పశ్చిమప్రాంతపు సంఘాద్రి తెగవారల—జ్ఞానియు, మేధావియు, వేదాంతియునై మధ్యత యుప్పుడు రాకపూర్వమే తనమేధాశక్తిచే భారతదేశమునంతయు జయించిన—శంకరునికన్న తెగ ఇదె చరిత్రను పరిశీలింతము. సంఘాద్రులు సరస్వతీ నదీతీరమునుండి వచ్చినవారలైనను, దానికావలినుండి వచ్చినవారలైనను, అప్పుడు నమంచి ప్రసిద్ధిలోనుండిన దేశమునకువచ్చిరి. వారలచటికి క్రొత్తవిజ్ఞానమును, క్రొత్త ఆదర్శములను, క్రొత్త భావములను, క్రొత్త ఊహలను అక్కడి జనులలో వ్యాపింపజేయు ప్రయత్నముతో వచ్చియుండిరి. వారలు అకాలమునకు తగినట్టు శాసనమును, ఆచారములను అవలంబించిరి.

భగవత్కింకరుడు

తిరువాన్కూరు, కొచ్చిను, బ్రిటిషు మలబారులు భారతదేశమందు సాధారణమైన కోలలతో తృప్తిపడి, తమసంప్రదాయాగతజీవనమును వదలని విపరీత పశ్చాత్యాచారాశ్రయములను ప్రాచీన ప్రపంచ కేంద్రములుగ నున్నవనుట సత్యము. ఈ గొప్ప సంస్కరణమును ప్రారంభించుటకు తిరువాన్కూరు నిశ్చయబుద్ధితో నాయకత్వము వహించుటయు దానికి తమము గ తగినదేయున్నది. ఘనతవహించిన శ్రీ చిత్తిరతిరునాల్ గారును, ఘనతవహించిన మహారాణీ సేతు పార్వతీబాయి గారును సుప్రసిద్ధమైన గొప్ప రాజవంశమునకు చెందినవారు, వారికివారి హృదయము, వారివయస్సుకు తగిన రాజనీతివైపుణ్యము తిరువాన్కూరు నేటిస్థితికి దెచ్చినది. ఈ ప్రాచీన రాజవంశ సంప్రదాయములయందు విశ్వాసముగలవారలై, ఘనత వహించిన మహారాజు గారు శ్రీ పద్మనాభ దాసులుగా, భగవంతుని ప్రతినిధిగా ఈరాజ్యమును పరిపాలించుచున్నారు. ఆమహోన్నతమౌ మార్తాండవర్మ కాలమునుండి ఇట్లేయున్నది. వారు చుట్టుప్రక్కల నుండిన రాజ్యములను జయించినపిమ్మట, జయించిన దేశములన్నిటిని శ్రీ పద్మనాభస్వామికి అర్పించి, తాము శ్రీ పద్మనాభదాసుడను పేరువహించిరి. ఈ మహోత్తరమగు త్యాగమునకు ప్రయోజనము లేకపోలేదు. ఈరాజ్యము అది ఏదేవునికియబడినదో ఆదేవునికిచెందును. రాజు ఆదేవునియొక్క సేవకుడుగను, ప్రతినిధిగను పనిచేయుచున్నట్లు అనుకొనును. మహారాజా గారికి తనరాజ్యములో ఐహిక విషయములమీదను ఆముష్మిక విషయములమీదను కూడ అధికారము గలదు, దేవాలయములపై అధికారముకూడ వారికేయున్నది. అట్లుండుటవలననే, ఘనత వహించిన మహారాజా గారు తమరాజ్యాధికారమునకు లోబడియున్న దేవాలయము లన్నిటియందును, దేవునిపూజించు విషయమునందు ప్రతిమానవుడును సమానుడు. ప్రతివాడును న్యాయమున కర్హుడును అవశ్యములను పాటించి పవిత్రము చేయవలెనని ఆజ్ఞాపించుట సులభసాధ్యమైనది.

ఆత్మగౌరవ పత్రము

ఈ మహాచర్యయొక్క విలువను, కేవలము, అది ఇంతవరకును అంటరానివారలుగ నున్న అనేకవేల హిందుసోదరులకు రాష్ట్రమందలి దేవాలయములలో ప్రవేశించి దేవునిపూజించుటకు తెంటనే ఒసగుచున్న సౌకర్యమునుబట్టిమాత్రమే నిర్ధారణచేయరాదు. ఈప్రకటన అస్పృశ్యులందరికి ఆత్మగౌరవమొసగినపత్రము వారలయందు క్రొత్తఆశలను, క్రొత్త జీవమును అంగీకరింపజేసినపత్రము. తిరువాన్కూరు ఇష్టదేవుని గాని "నీచకులుడు" అని అనదు. తనకు చెందియున్న తెగవారలకు ఈఘనత్వము, భగవంతునిఎదుట నమనుష్యులైనందున వారలు సమానులని ఒప్పుకొనుటమాత్రమే చాలదు. ఆర్థికోద్ధరణ, వారికివసరముకాని ఆత్మవిశ్వాసము, ఆత్మగౌరవము, ఆధ్యాత్మిక శ్రద్ధ— ఇవియు ఆర్థికోద్ధరణ ములవలెనే గణింపరాని విలువగలవి. దేశ్యవసము పునర్నిర్మాణము చేయుటయందు అవి గొప్ప మెట్లు. ఈసంస్కరణ ఆత్మగౌరవమును కోరుటయేగాక, తాను దేశజీవితములో చాల ముఖ్యభాగమని ప్రతివాడును తలచుచుండుటయే ఈమాటయొక్క సారము.

సవర్ణుల ఆహ్వానము

క్రొత్తప్రకటన మహోత్తరముగ సమర్థించబడినది. ఈప్రకటనను దేశమందలిఅటువంటి సవర్ణులందరును సమాజోత్సాహముతో ప్రశంసించినారు. ఇందుకు ప్రతిదినము దేవాలయములలో అందరును కలిసియుండుటయే నిదర్శనము. ఈదేవాలయములయందు భగవంతునిఎదుట మానవులందరు సోదరులను అవశ్యము సంపూర్ణముగ పాటించవలసి యున్నది.

మొకటి గొప్పతనము

హిందూమతమును దానిమొదటిస్థితి దెబ్బ అప్పటిబలమును ప్రకాశమును సమకూర్చినచో, ఆదితప్పక యుగములకొలది కాలమునుండి వచ్చుచున్న సహనముతోను, అన్నిమతములయెడను అవశ్యములయినను ప్రేమతోను ప్రకాశించగలదు. పునరుజ్జీవింపజేయబడు. సర్వకాలీన పొందిన హిందూమతము అన్ని మతములవారును, అన్ని తెగలవారును ఎక్కువగా సొంతమువను సంబంధించినట్టి విషయములలోదప్ప, తక్కినవాటిలో తాను భిన్నమతములవలెం చుచున్నామనుమాటమరచి; సాంఘికభావము అన్నిటిని జాతి ప్రకృతిసిద్ధమగు చిత్తవృత్తులకాకను ఆధారపడియుండు అట్టిభేదములు సాంఘికశాస్త్రములందును, ఆర్థిక యత్నములందును, రాజకీయోద్యమములందును, సర్వసామాన్య సేవలందును పొడసూపకుండ కలిసి ప్రయత్నము చేయుము; సమానాశయములను సాధించు ప్రయత్నమునందు కలిసి పనిచేయునట్లు చేయగలదు.

— "ది ఇండియన్ రెవ్యూ"

ప్రకటన

నైజాము రైల్వేకు సంబంధించిన యీక్రింది స్టేషనులలో రాలిన మసిబొగ్గు (బూడిద)సాలీనా కాంట్రాక్టు 1-2-38 మొదలు 31-1-39 వ సంవత్సరము వరకు కొనగోరువారి టెండర్లు కావలసియున్నవి:—

1. సికింద్రాబాదు—వాడి
   సికింద్రాబాదు, లింగంపల్లి, మరియు వాడి స్టేషనులు మినహా యితర స్టేషనులు.
2. సికింద్రాబాదు—ఖాజీపేట
   సికింద్రాబాదు, లాలాగూడ, భువనగిరి, ఘటకేశ్వరము, బీబీనగరము, మరియు ఖాజీపేట స్టేషనులు మినహా యితరస్టేషనులు.
3. సికింద్రాబాదు—పూర్ణ
   సికింద్రాబాదు, పూర్ణ స్టేషనులు మినహా యితర స్టేషనులు.
4. సికింద్రాబాదు—ద్రోణాచలము
   సికింద్రాబాదు స్టేషనుతప్ప యితర స్టేషనులు.

టెండర్లు నాలుగు సెక్షనులకు యుండవలయును గాని విడి సెక్షనులకు యుండరాదు.

సీల్డు టెండర్లు నైజాము రైల్వే లోకో అండు క్యారేజి సూపరెంటెండెంటు ఆఫీసు లాలాగూడ 4వ ఫిబ్రవరి 1938 సంవత్సరము మ. ధ్యాహ్నము లోగా యీక్రింద దస్కతుచేసిన వారికేవరకు దాఖలు చేయవలెను.

ఇందుకు సంబంధించిన షరతులు పై చెప్పిన ఆఫీసులో తెలియబడును.

రైల్వే ఎక్కువ టెండరుగాని ఏటెండరు అయినను ఒప్పుకొనుటకు బాధ్యతకాదు.

యఫ్. యి. హాఫ్

లోకో అండు క్యారేజి సూపరెంటెండెంటు.

మ. ఘ. వ. నైజాంస్టేటు రైల్వే

12, 13, 14, ఫిబ్రవరి 1938 తేదులలో

నిజామాబాదులో వ్యావసాయక, పారిశ్రామిక ప్రదర్శనము

నైజాం రైల్వేలో అన్ని స్టేషనులనుండి నిజామాబాదుకు యీ క్రింది తగ్గింపుల ప్రయాణీకులకు, ప్రదర్శకములకు యివ్వబడుచున్నవి.

(1) ప్రయాణీకులకు తగ్గింపులు:—5 ఫిబ్రవరి 1938 శనివారమునుండి 14 ఫిబ్రవరి 1938 సోమవారము (రెండురోజులు కలుపుకొని)

1, 2 తరగతులు 50 మైళ్లపై దూరమునుండి ఒక ప్రయాణమునకు 1¼ పంతులు ఛార్జి రెండు ప్రయాణములకు

3 తరగతి 50 మైళ్లకు పై దూరమునుండి ఒక ప్రయాణమునకు చార్జికి 1¼ పంతులు. రెండు ప్రయాణములకు.

50 మైళ్లకు తక్కువ దూరముగల ప్రదేశములవారు, యీ క్రింది చార్జిల నుగాని, ఒక ప్రయాణమునకు రెండంతలుగాని, ఏది తక్కువగాయున్న అది యివ్వవచ్చును.

1 తరగతి	2 తరగతి	3 తరగతి
రు. అ. పై.	రు. అ. పై.	రు. అ. పై.
8—8—0	4—4—0	1—10—0

3 సంవత్సరములకు పైబడి 12 సంవత్సరములకు లోబడిన పిల్లలు పెద్దలు చార్జిలో సగము చార్జి చేయబడును.

ఈ టిక్కెట్లతో తిరుగు ప్రయాణమును 20 ఫిబ్రవరి 1938 అర్ధరాత్రి వరకు పూర్తి చేయవలెను.

(2) ప్రదర్శకములకు తగ్గింపు:—20 జనవరి 1938 నుండి మార్చి 1 వ తేది 1938 వరకు (రెండురోజులు కలుపుకొని) యుండును.

దీనికొరకై ప్రత్యేకించబడిన ఫారముమీద పంపబడు స్టేషను మాస్టరు చేతను, ప్రదర్శనపు కార్యదర్శిచేతను వ్రాయబడిన పత్రమును చూపినయెడల, యిదివరకున్న మామూలుగనే, అనగా, పోవుటకు పూర్తి చార్జి యిచ్చినచో, తిరిగివచ్చుటకు చార్జి లేకుండగనే, సామానుల బండ్లలోను, ప్రయాణీకుల బండ్లలోను యీక్రింది నిబంధనలకు లోబడి యివ్వబడును. (1) అమ్ముడుపోక తిరిగిపోయినయెడల, మొదట బయలుదేరిన స్టేషనుకు వచ్చినపోవలెను తిరిగి తీసుకొనిపోబడును (2) నష్టమును యజమాని భరించు బాధ్యతతో, నష్ట బాధ్యతా పత్రమును సంతకము చేయు చుకొని తీసుకొని పోబడును.

ఇతర వివరములకు, ప్రదర్శకములను తెచ్చువారు స్టేషను మాస్టరుతో సంప్రదించవలయును

చీఫ్ కమర్షియల్ మేనేజర్

యన్. యస్. రైల్వే

సికింద్రాబాదు.

మ. ఘ. వ. నైజాంస్టేటు రైల్వే

నోటీసు

నెం. 37 అప్ మరియు 38 డౌన్ ప్యాసింజరుబండ్లు శికింద్రాబాదు మరియు మహబూబ్‌నగర్ రాకపోకల కాలములలో మార్పు.

1 ఫిబ్రవరి 1938 నుండి నెం 37 అప్ మరియు 38 డౌన్ ప్యాసింజరుబండ్లు శికింద్రాబాదు, మహబూబ్‌నగరం మధ్య యీక్రింద చూపినవిధముగా కొలది మార్పులతో నడచును.

38 డౌన్ ప్యాసింజరు		గం. ని.	37 అప్ ప్యాసింజరు		గం. ని.
శికింద్రాబాదు	పోక	17-33	మహబూబ్‌నగర్	పోక	7-23
జామె ఉస్మానియా	,,	17-43	జడ్చర్ల	,,	7-45
హైదరాబాదు యం.జి.	,,	17-53	గొల్లపల్లి	,,	7-58
యాఖుత్‌పూర	,,	18-05	బాలానగర్	,,	8-19
ఫలక్‌నుమా	,,	18-16	షాద్‌నగర్	,,	8-50
ఉందానగర్	,,	18-36	తిమ్మాపూర్	,,	9-23
తిమ్మాపూర్	,,	19-00	ఉందానగర్	,,	9-54
షాద్‌నగర్	,,	19-31	ఫలక్‌నుమా	,,	10-13
బాలానగర్	,,	19-51	యాఖుత్‌పూరా	,,	10-21
గొల్లపల్లి	,,	20-16	హైదరాబాదు యం.జి.	,,	10-29
జడ్చర్ల	,,	20-29	జామె ఉస్మానియా	,,	10-41
మహబూబ్‌నగర్	రాక	20-53	శికింద్రాబాదు	రాక	10-55

నెం. 38 డౌన్ ప్యాసింజరుబండి అన్ని సబర్బన్ స్టేషన్లవద్ద యిదివరకు మాదిరిగనే శికింద్రాబాదు, ఫలక్‌నుమా మధ్య ఆగును.

శికింద్రాబాదు
ది 25 జనవరి 1938

బై ఆర్డర్
జి. హెచ్. ఖాన్.
ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంటు

ఈ పత్రికను ... ముద్రించి ప్రకటించిరి.

అరబీ ప్రచారమునకు విద్యాశాఖ సర్క్యులర్

"మహమ్మదీయుల ధార్మిక గ్రంథము అరబీ భాషయందు గలదు. కాబట్టి మహమ్మదీయులు ఖురాన్, నమాజు, కలమా అరమా చక్కగా గ్రహించుటకు తగిన జ్ఞానము అరబీభాషయందు సంపాదింపవలయును" అని నిజాం ప్రభుత్వ విద్యాశాఖవారు ౧౯౩౮ ఫసలీ సంవత్సరారంభమున ౪ అజాంతరోజు గస్తీద్వారా ప్రకటించిరి. అందువలన విద్యాలయము లన్నిటిలో అరబీ విద్యపై ప్రధానోపాధ్యాయులదృష్టి ప్రసరించుట కోర్జమొక గిబడినది. పూర్వము వుంతీయా మాభాష మాసంస్కృతిపైపూర్తిగా అమలోబడునాదికన్న మించి అక్రమముగ జరిగినది. ఈ విద్యాలయములలో నిరపబడువిద్య గురుక్కస్లు అంజుమన్లాసే దీర్—కదాలయందు గలదు మా పవిత్ర మతగ్రంథములు సంస్కృతభాషయందు గలవు. మహమ్మదీయులకు పాఠశాలలలో అరబీవిద్య నిర్బంధమైనట్లుల తమ బహుసంఖ్యాక ప్రజలగు హిందువుల, పారసీ క్రైస్తవ మతాలంబకుల మాతృభాష బోధించు నిర్ణయము విద్యాలయములయందు చేర్పరచుటయందే ప్రభుత్వమువారి న్యాయపాలనముగలదు. హిందూ బాలబాలికలు తమ ధార్మికగ్రంథము అగు వేదము శాస్త్రము అభ్యసించుటకు సంస్కృతభాష బోధించుటకు తగుపద్ధతుల పాఠశాలలలో చేర్పరచుటకు విద్యాశాఖవారిదృష్టిని ప్రసరింపజేయుచున్నాము. హిందూ మహాసభ అందుకతమతము సంస్థానములలో నైజాము ప్రభుత్వమునుఅనుసరించుటకు ప్రార్థించుచున్నాము.

ఈ ౨౦వ శతాబ్దమునందు అరబీభాష పరిచారి మన్యదేశములందు తగ్గిపోయినది; తగ్గిపోవుచున్నది. ఇటీవలనే టర్కీ మహానుభావుడు టర్కీ-ఫర్బ్యటువారికిర మీదేశ మతసంబంధమున వారు వివరించు విషయములందు సంపూర్ణస్వేచ్ఛను ఇచ్చియున్నారు. ప్రకాశ్ లాహోరునందు ప్రకటించిరి "జాతీయ పార్లమెంటునుద్దేశించి మాదేశమునందు వరాయి (ఖురాన్) విషయములో ముస్తఫా కెమాల్ పాషాగారి దృష్టి మరల్చుటకు వారికి వ్యతిరేకముగా కృషిసలుపబడె కారావిషయము గ్రహించి ఖురాన్ గ్రంథమును తమగడినుండి వారలికి వివరించిరి. ౧౩ వందల సంవత్సరముల పూర్వతరము వాసిరై రచింపబడినవానితో ఆ ప్రాచీనాచార మూఢవిశ్వాసములతో టర్కీ పాదములు బంధింపబాలవు. ఖురాన్ అయతులు సుందరాక్షరములతో మసీదు గోడలపై లిఖింపబడుచుండెను. ఈసంవత్సరమా స్థలములందు టర్కీ యందు తయారైన వస్తువులచేవాడుదు, విమానపు లాటరీటిక్కెట్టు కొనుడను ప్రకటనాపత్రము అంటగట్టుట జరిగెను లాజ్జాపించిరి" అని విశదపరచిరి. ముస్లిం దేశములలో అరబీభాషను కలుగుచున్న అవస్థ యిటుల గలదు. కాని సంస్కృతభాషను, ఆ గ్రంథములను నాగరిక దేశములన్నియు తమవిగా చేసుకొనుచున్నవి. జర్మనీయందు సంస్కృతభాష నిర్బంధముగా గలదు, కెమాల్ పాషాగారు వేదముల టర్కీ భాష్యము కోరుచున్నారు. వేదములకు భాష్యము ప్రకటించుట కిటీవల అమెరికాయందొక సంఘము స్థాపింపబడినది. నిజాము ప్రభుత్వము వారు తమయున్నతికై కెమాల్ పాషాగారి నాగరిక ప్రపంచపద్ధతి అలోచింతురని ఆశించుచున్నాము.

"వైదిక్ సంస్కృత వ్యాఖ్య"

రాష్ట్రీయ వార్తలు

నిజామాబాదజిల్లా అభివృద్ధి పక్షము

అధ్యక్షుని పర్యటనము

(గోలకొండ ప్రతినిధి)

నిజామాబాద ఇస్ఫందారు ౨౩

నిజామాబాదజిల్లా అభివృద్ధి పక్షాధ్యక్షులు జి నారాయణరెడ్డి (వకీలు)గారు యీనెల ౨౦, ౨౧ తేదీలు (రెండురోజులు) ఆరమూరు తాలూకా గ్రామములు ౧ చౌటపల్లి, ౨ ... ౩ మోర్తాడు ౪ ... (కొల్వా) ౫ కమ్మరపల్లి, ౬ ... పర్యటనచేసి ౨౨ తేదీని నిజామాబాద చేరిరి వారి వెంబడి ఉపకార్యదర్శి పి సత్యనారాయణగారు సభ్యులు ... రెడ్డి (వకీలు)గారు ... [illegible]

చౌటపల్లి గ్రామములో ఆంధ్ర గ్రంథాలయ స్థాపన

[illegible]

చౌటపల్లి గ్రామములో ఆర్యసమాజ స్థాపన

[illegible]

గ్రంథాలయ పునరుద్ధరణము

(ఒక విలేఖరి)

[illegible]

టప్పా సౌకర్యము

(గోలకొండ విలేఖరి)

పాల్వంచ జన ౨౨

సంస్థానగ్రామములలో ఇటీవల దమ్మపేట యుద్రంకోటలందు క్రొత్తగా టప్పాఖానా ఏర్పడి కొంతసౌకర్యము కలిగినది ... [illegible]

ము సాఫరు ఖానాలు — రహదార్లు

ముల్కలపల్లి ... గ్రామములందు ముసాఫరుబంగళాలు నిర్మించబడుచున్నవి ... [illegible]

శ్రీ నారాయణాంధ్ర భాషానిలయము

(ఒక విలేఖరి)

[illegible]

భారతస్వాతంత్ర్య సమరము అంతముగాలేదు

నెహ్రూ పండితుని హెచ్చరిక

[illegible]

పోలీసురాజ్యాలో రాజా వేషము

అమీరుగారి న్యాయప్రదానమువల్ల విముక్తి

(ఒక విలేఖరి)

[illegible]

కొల్లాపురం బస్సు ప్రయాణికుల ఇబ్బందులు

[illegible]

—కె వి ఎస్. రావు,

ఆంధ్ర నాట్యకళా మండలి

[illegible]

శ్రీధరగ్రంథాలయస్థాపన

(ఒక విలేఖరి)

[illegible]

The only
Leading National
Bi-weekly
of the
Andhra Provinces.

గోలకొండపత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

GOLKONDA
The only out-standing effective medium for the ventilation of views and grievances of 70,00,000 Andhras of the Premier State

Volume 12

HYDERABAD - DECCAN

Monday 31 st January 1938

Number 75

భారత దేశములో రిపబ్లికు ప్రభుత్వము స్థాపింపబడవలెను.

కాంగ్రెసుమంత్రులకు గవర్నరులకు విభేదములు గలవు.

యూరోపు శాంతినికోరుచున్నది

కావున ప్రస్తుతము ప్రపంచయుద్ధము ప్రారంభముకాదు

సుభాసుబోసు-భారత పత్రికాప్రతినిధులతో సంభాషణ

కలకత్తా: జన ౨౮.

“భారతదేశమునందు ఫెడరల్ రిపబ్లికు యేర్పడవలెను. కాన ౧౯౩౫ చట్టములో సూచింపబడిన ఫెడరలువిధానము అనుపయోగము.” అని నేడు ఉదయము భావికాంగ్రెసు అధ్యక్షులగు శ్రీ సుభాసచంద్ర బోసుగారు పత్రికా ప్రతినిధులతో సంభాషణా సందర్భమున ప్రకటించిరి.

“ఏడురాష్ట్రములలోను కాంగ్రెసుమంత్రుల పరిపాలన సంతృప్తికరముగానున్నదనియే బ్రిటనునాయకులు తలచుచున్నారు. గవర్నరులకును, మంత్రులకును వివాదలు కలుగుననుభయము తమకుండెనని వారు స్పష్టపరచిరి. పైకి గంభీరముగాయగుపడుచున్నను, లోపలగవర్నలకు, మంత్రులకు., మంత్రులకు, సివిలియనులకు అభిప్రాయభేదములు పెంపొందుచునే యున్నవి. ఎప్పుడో ఈవిభేదములు విషమావస్థను తెచ్చిపెట్టుట కవకాశముగలదు. మంత్రివర్గములు దేశహితమునకై దీక్షవహించనంతకాలమే అధికారము నందుందెదరు. నిరంకుశాధికారులు వీరివలలో నెప్పుడును చిక్కుకొనరు.” అనిబోసుగారు తెలిపిరి.

“స్పెయిను అంతఃకలహమువలన గలుగుచున్న విపరీతనష్టమును చూచుచు యూరోపులో నెవరును యుద్ధమునకు సిద్ధమైలేరు. కాని అందరును సేవలను యుద్ధపరికరములను సిద్ధపరచుకొనుచునే యున్నారు. ఒకవేళ యుద్ధమే తప్పనిసరి యగుచో అది యూరోపు మధ్యభాగమునందు ప్రారంభమై తూర్పుదేశములకు వ్యాపించును. అయినను అందరును శాంతినే వాంఛించుచున్నారు. కావున ప్రస్తుతము యుద్ధము ప్రారంభముకాదు.” అని సుభాసుబాబు తమ అభిప్రాయమును స్పష్టపరచిరి.

“డిటన్యూల విడుదలను గావించుచున్నందులకు వంగరాష్ట్ర ప్రభుత్వమువారు అభినందనీయులు. అయినను రాజకీయఖైదీలనందరను వదలునట్లు గట్టికృషిసలుపవలయును. ఈవిషయమున మహాత్మునితోను, కార్యకారిణీసభతోను ఆలోచించనిది ఎట్టివిధాన మవలంబించ వలసినది చెప్పజాలను.

ప్రభుత్వము ఫెడరేషను యేర్పడకుండ జేయుటకు అహింసావిధానముల నవలంబించి గట్టిప్రయత్నములు సలుపవలయునని నా అభిప్రాయము” అని బోసుగారు నుడివిరి.

శ్రీసుభాసుబోసుగారు భారతదేశము, భారతీయులపట్ల డివెలరాగారికి సంపూర్ణసానుభూతిగలదని తెలిపిరి. విఖ్యాత నవలా రచయితయగు శ్రీ శరశ్చంద్ర చటర్జీగారి మరణమునకు తమసానుభూతిని ప్రకటించిరి.

శ్రీ సుభాషుచంద్రబోసుగారి స్వీయచరిత్ర త్వరలోనే ప్రకటింపబడనున్నది.

ప్రభుత్వమువారి ప్రతికూల పాలన

ప్రజా అసమ్మతి

(గోలకొండ ప్రతినిధి)

మైసూరు జన ౨౯

ప్రభుత్వమువారిటీవల కొంతకాలమునుండి సంస్థానమునందు కలుగుచున్న ప్రజాభిప్రాయమును,సంచలనమును అణచివేయుటకు ప్రతికూలపద్ధతులనవలంబించిరి. దీనివలన ప్రజలలో అలజడికలిగినది. సంస్థానమునందంతట నిషేధాజ్ఞలు ప్రబలుచుండుటవలన కృష్ణరాజ పేటవారు, నిషేధాజ్ఞకు ప్రతికూలముగా, ప్రజా అసమ్మతి విశదపరచుటకు శ్రీ హెచ్. సి. దాసప్పగారి అధ్యక్షతక్రింద జనవరి ౨౫ తేదిన బహిరంగసభ సమావేశపరచిరి.

టి. యస్. రాజగోపాల అయ్యంగారు ప్రభుత్వమువారన్యాయముగా పన్నులు చెల్లించుచున్నవారిలో అనేకులపై ప్రసిక్యూషన్లు నిర్మించవలెదను నేరముపై అభియోగములు జరుపుట న్యాయమని నుడివిరి.

ప్రభుత్వమువారు, పురపాలకవర్గము వారద్యక్షుని నియామక మేకగ్రీవముగా అంగీకరించి విశదపరచినను, కె. ఎఫ్. నారిమన్ గారికి స్వాగతపత్ర మర్పించుటకు తీర్మానించినను, త్రోసివేయుట అన్యాయమే గాక సంస్థను అగౌరవపరచుటయని బలికిరి.

శ్రీ అకణ్ణారావుగారు కౌన్సిలునందు తమ సభ్యత్వముల విరమించుకొని రాగా వారిసభ్యుల నభినందించుచు. కౌన్సిలునందు ఆత్మగౌరవము, ప్రజా విశ్వాసములేని సభ్యులు వెంటనే తమ పదవులకు రాజీనామా లొసగవలయునని తీర్మానము యేకగ్రీవముగా అంగీకరింపబడెను.

బలవంత ఆహారము

హజారిబాగ్ జన ౨౯

జిల్లా, పురపాలకవర్గములు, కాంగ్రెసు కమిటిసభ్యుల పరిషత్తునందు పాల్గొనుటకు అబ్కారిశాఖా మాత్యులకు జన్మాలు చాదరిగా రిచ్చుటకై అనుదించిన సందర్భమున సెంట్రల్ జేలు కీతించిరి.

జేలునందు ౧౫వ జనవరినుండి నిరశనవ్రతమారంభించిన నిర్బంధితులలో పరిస్థితిచాలా దుర్భరముగా నుండుటవలన ప్రభుత్వమువారు బలవంతముగా ఆహార మొసగుచున్నారు.

తూర్పుగోదావరి ఆంధ్రమహాసభ

(గోలకొండ విలేఖరి)

ముంగండ అగ్రహారము జనవరి ౨౯

ద్వితీయ తూర్పుగోదావరిజిల్లా ఆంధ్రమహాసభ రాజోలుతాలూకా ముంగండఅగ్రహారములో బళ్ళారి ఆంధ్రనాయకులు శ్రీపత్రికాపతి వెంకట సుబ్బారావు పంతులు బి. ఏ. బి. ఎల్ గారి అధ్యక్షతక్రింద ౨౫వ తేదిని సమావేశమయ్యెను. జిల్లా పలుప్రదేశములనుండి ప్రతినిధులు విచ్చేసియుండిరి. సభ సరిగా ఒంటిగంటకు ఆరంభింపబడెను. దైవప్రార్థన యైనతర్వాత ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ సుసర్ల శ్రీరామచంద్రశర్మపంతులుగారు వారి ఉపన్యాసమును చదివిరి. శ్రీరామ నృసింహాగారి ఆంధ్రమహాసభానుభవము నందు వ్యక్తీకరించినట్లున్నది. తర్వాత అమలాపురం ప్లీడరు శ్రీ బి ఎస్. శాస్త్రిగారు సభా ప్రారంభము గావించిరి. అధ్యక్షులు బళ్ళారివారు. యువకనాయకుడు. గొప్ప ఆంధ్రాభిమాని. బళ్ళారి జిల్లాలోని తూర్పు తాలూకాలైన ఆదోని, ఆలూరు రాయదుర్గ, బళ్ళారి తాలూకాలను ఆంధ్రరాష్ట్రములో నుంచుటకై వెంకట సుబ్బారావు పంతులుగారు చేయుచున్న కృషి, పడుచున్నశ్రమ మిక్కిలిగొప్పది. ఆయన బళ్ళారిలోనుండి ఆంధ్రరాష్ట్ర ప్రబోధమును గావించుచున్నారు.

అట్టివారిని పూర్వాంధ్రములోని మండలాంధ్రసభకు సభాపతిగా పిలుచుకొనివచ్చుట దివ్యముగ నున్నది. పంతులుగారు తమ ఉపన్యాసములో ఆంధ్రరాష్ట్రము విధిగా ఏర్పడవలెనని నిర్వచించిరి. రాయలసీమ సర్కారుల ఆంధ్రులమధ్య విభేదముండ రాదనిరి. రాయలసీమకు ప్రత్యేకరాష్ట్రముండుటకు అవకాశములు లేవనిరి. భారతవర్ష రాష్ట్రములతో పోల్చిన ఆంధ్రరాష్ట్రము స్వయంపోషకమైనదనిరి.

సభ దిగ్విజయముగ జరుగుటకై యని వ్రాసిన వారు శ్రీయుతులు అయ్యదేవర కాళేశ్వరరావు పంతులు, మాగంటి బాపినీడు, బయ్యా సూర్యనారాయణమూర్తి (పార్లమెంటరీ సెక్రెటరీలు) పాడు గణపతిపంతులు, (తిరువళ్ళూరి) బొంబాయి వర్తకున్న కల్యాణి ఆంధ్రసంఘ కార్యదర్శిగార్లు. సభాతీర్మానములలో రాష్ట్రతీర్మానము ముఖ్యమైనది. “శ్రీబాగ్” ఒడంబడికను అంగీకరించుట రెండవది. సరిహద్దులతీర్మానము మూడవది, ఇందు బరంపురం పట్టణము, పర్లాకిమిడి తాలూకాభాగము, జయపురం ఏజన్సీలను ఒరిస్సారాష్ట్రమునుండి తిరిగి ఆంధ్రభూమిలో కలుపవలెననియు, బళ్ళారి నగరము తత్పరిసర ప్రాంతమును ఆంధ్రరాష్ట్రములో నేయుంచవలెననియు, సి. పి. చాందాజిల్లాలోని శిరవంచతాలూకాను తూర్పుగోదావరిజిల్లాతో కలుపవలెననియు, చెంగల్పట్టుజిల్లా తిరువళ్ళూరు, తాలూకా కచ్చిబాడు తెలుగుగ్రామములను, సేలంజిల్లా హోసూరుతాలూకాను చిత్తూరుజిల్లాలో కలుపవలెననియు యీతీర్మానమున్నది. మరొకటి తుంగభద్ర ప్రాజెక్టును శీఘ్రముగ ప్రారంభింపుమని మరిరెండు తీర్మానములలో రాష్ట్రనిర్మాణమునకు మదరాసుమంత్రులు పూనుకొనునట్లు జిల్లా తాలూకాసంఘములు ఒత్తిడిచేయవలెననియు, అర్థశాస్త్రములు నన్నిటిని ఆంధ్రభాషలోనికి పరివర్తింపవలెననియు యున్నది.

మండలాంధ్ర మహాసభా స్థాయిసంఘమునకు యీసారి అధ్యక్షుడు శ్రీనడింపల్లి సుబ్బరాజుగారు ఎం. ఎల్. సి. (రాజమండ్రి జిల్లాబోర్డుప్రెసిడెంటు) ప్రధానకార్యదర్శి శ్రీసుసర్ల బ్రహ్మదేవశాస్త్రి ముగ్గురు ఉపాధ్యక్షులు, మరియిద్దరు సంయుక్త కార్యదర్శులు, సభ్యులయున్నారు.

సభాపతికి ప్రతినిధులకును వందనములర్పించుటతో సభ ముగిసెను.

మైసూరు ప్రభుత్వమువారు

అనధికార సభ్యులు గల కమిటిని విశ్వసించుట

రాజకీయ సంస్కరణముల ప్రభుత్వము వారంగీకరించుట

సంస్థానములకు బ్రిటిషిండియాకు విభేదములేదు

(గోలకొండ ప్రతినిధి)

బెంగుళూరు జన ౨౯

“కేవలము రాజకీయమునకే గాక ఆర్థిక కారణములవలన ఫెడరేషను సమస్య స్వదేశ సంస్థానములకు ముఖ్యముగా గలదు. ప్రస్తుతము కన్న దేశమున కధికమగు రాజకీయ ప్రతిపత్తి యేర్పడుటకుతప్ప వీరు ఫెడరేషనుయందు చేరుట కిచ్చగించరు.

బ్రిటిషు భారతరాష్ట్ర ప్రతినిధులకు ప్రతికూలముగా సంస్థాన ప్రతినిధులందరు వోటుచేయుదురని సంస్థానములు ఫెడరేషనుయందు చేరుటకు విరోధించువారి హృదయములందు మరొక యూహీకాహమొకటి గలదు. సంస్థానములు దేశమునందొక ముఖ్యభాగముగుటంజేసి దేశాభివృద్ధికి బ్రిటిషు భారత రాష్ట్రముల కున్నంత పట్టుదల, అభిమానము సంస్థానములకు సహితము గలదు.”

అని శ్రీ డి. వి. గుండప్పగారు మైసూరు శాసనసభయందు ౧౯౩౫ ఇండియా శాసనము, ఫెడరేషనులో మైసూరు చేరు భాగమును విచారించుటకొక సంఘము యేర్పాటుచేయు తీర్మాన ప్రతిపాదనము ప్రభుత్వమువారంగీకరించు శాసనసభయందు ప్రభుత్వ సభ్యులగు యస్. పి. రాజగోపాలాచారిగారు తమ అభిప్రాయము విశదపరచిరి.

శాసనసభయందు అంత్యజుల ప్రతినిధియగు శ్రీ మురుగేశం పిళ్లెగారు అసంపూర్ణ మద్యపాన నిషేధముగురించి తీర్మానము ప్రతిపాదింప “ఈ విషయమునందు బ్రిటిషు భారత రాష్ట్రములందు జరుగుచున్న, జరుపబడుచున్న పరిస్థితులు గమనించబడుచున్నవ”ని ప్రభుత్వ సభ్యులగు యన్. మాధవరావుగారు సమాధానమొసగిరి.

కౌన్సిల్ భవనమునందు మైసూరు శాసనసభ సర్ మిర్జా యిస్మాయిల్ దివాన్ అధ్యక్షతక్రింద సమావేశమైనది.

ప్రశ్నా సమయమునందు ప్రభుత్వసభ ప్రధమసభ్యులగుయస్. పి. రాజగోపాలాచార్యులుగారు చిటల్ దుర్గమునందు క్షామభావముతో పంటలు నష్టమైనవారికి తగురీతిగా మాఫీలు, బరాయిందా లొసగుటకు ప్రభుత్వమువారి ఆలోచనయందుగలదనియు, అవసరమైయున్నప్పుడు ప్రభుత్వమువారు సర్వసిద్ధముగా గలరని సభ్యుల కెరుకపరచిరి.

బేలూరి శ్రీనివాస అయ్యంగారి ప్రశ్నకు ఆచారిగారు సమాధానమొసగుచు ౧౯౩౭ మే నుండి ౧౯౩౭ సెప్టెంబరు మాసమువరకు “రాజద్రోహము”, “జనూనము”, “నిషేధ” మొదలగు సెక్షన్లక్రింద ౧౪౭ అభియోగములు జరుపబడినవనియు, ౧౯౩౭ అక్టోబరు డిసెంబరుమధ్య ౧౬మాత్రమే జరిగినవని పలికిరి.

ప్రజా ప్రతినిధులుగల పురపాలకసంఘములు, జిల్లాబోర్డులలో, యితర ప్రజాహిత సంస్థలలో జరుపబడిన కార్యములను పరిశీలించుట కధికారులు, అనధికారసభ్యులుగల సంఘమేర్పడుటకు కె. ఆర్. సుబ్బణ్ణాచారి(హాసన్)గారివలన ప్రతిపాదింపబడిన తీర్మానము వాదోపవాదానంతర ముపసంహరింపబడెను.

“మ. వ. మహారాజాగారి ప్రభుత్వము ౧౯౩౫ యిండియా అక్టు నొసగు అధికారము పరిశీలించుటకు, అఖిలభారత ఫెడరేషన్ అధ్యాయమును మైసూరును ఫెడరేషనుయందు చేర్చుట కంగీకరించిన తదుపరి పరిపాలనా, శాసనా సహాయములు పలుకుటకు సౌకర్యము నేర్పరచి వానిపై, తత్సంబంధ విషయములపై ప్రభుత్వమువారికి సూచించుటకై శాసనసభవారు సిఫారసు చేయుచున్నారు” అను తీర్మానమును డి. వి. గుండప్ప (విశ్వవిద్యాలయము) గారు ప్రతిపాదించిరి.

ఆశాసనము వందలేక ఆరిష్టదాయకవిషయములు గలవనియు, భారతీయ జాతీయ భావన చేయుటకు కల్పింపబడినదనియు, లార్డు లోథియన్ గారు విశదపరచినటుల దానిపై నేర్పడిన ఆక్షేపణలు ఫెడరల్ భావమునకు ప్రతికూలముగా లేవనియు, రాజగోపాలాచారి వంటి సాంప్రదాయులకు “శాసనమందు మాతృదేశ శాసనమునకు రూపమేర్పడనప్పుడే యేమోచిత్రము గలిగించునని అనగొలుపుట, బ్రిటిషు రాష్ట్రములకు సంస్థానములకు. వాదోపవాదములకైన, యేకపరచుట విభిన్నముగా నుంచుటకన్న మేలు గలదనియు, యీ వాదోపవాదములు విశేషముల అంతమగుటకు శాసనమందవకాశములు గలవని” సూచించుచున్నాను.

ఇంతేగాక సంస్థానములన్నియు నిరంకుశముగా పరిపాలింపబడుచున్నందున వీని ప్రతినిధులు బ్రిటిషురాష్ట్ర ప్రతినిధులకు వ్యతిరేకముగా సామ్రాజ్యవాదులకు అనుకూలముగా, ప్రజాసత్తాభావ భిన్నముగా తమసమ్మతి యొసగెదరని యీయుద్దేశమున కొందరాక్షేపించుచున్నారు. కాని అసెంబ్లీయందు (౧) సెరహాంటు అధికారము (౨) సంస్థానముల ప్రజాభిప్రాయము (౩) జాతీయభావము పైరికయొత్తిడి కార్యరూపము దాల్చియుండిననూ. సంస్థానములు అభివృద్ధిచెందకనంతవరకు ఫెడరేషను వీలులేదు, కాని ఫెడరేషను కార్యరూపము దాల్చనంతవరకు సంస్థానములు అభివృద్ధి చెందజాలవు” అని గుండప్పగారు బలికిరి.

బేలూరు శ్రీనివాస అయ్యంగారు బలపరచిరి. సబ్బణ్ణాచారిగారు తీర్మానమును ప్రతిఘటించిరిగాని కారణము తెలుపలేదు.

ప్రభుత్వసభ్యులగు రాజగోపాలాచారిగారు ప్రభుత్వమువారు తీర్మానమును అంగీకరించుచున్నారని “ఫెడరేషను మైసూరు చేరు సంబంధములో గుండప్పగారితో పూర్తిగా నేకీభవించుచున్నాను. ౧౯౩౫ ఇండియా అక్టు తీర్మానింపబడుటవలన దానినుండి తప్పించుకొనువీలులేదని మీరందరు నాతో ఏకీభవింతురని తలంచుచున్నాను.

“పొలిటికల్ డిపార్టుమెంటులనుండి తమ ఆజ్ఞలు బడయుచుండుటచేసంస్థానప్రతినిధులు అభివృద్ధి ప్రతికూలురుగానుండెదరు. వీరుదేశాభివృద్ధికి ప్రతికూలముగా వోటుచేయవచ్చును. కానియీనిర్ణయము నిరర్థకము. సంస్థానములు భారతదేశమందలి ముఖ్యభాగము, బ్రిటిషురాష్ట్రములవలెనె యివియు దేశాభివృద్ధి కాంక్షించుచున్నవి.

“కేవలము రాజకీయముకనే గాక ఆర్థిక కారణములవ ఫెడరేషను సమస్య స్వదేశ సంస్థానములకు ముఖ్యముగాగలదు. ప్రస్తుతముకన్న దేశమున కధికముగ రాజకీయప్రతిపత్తి యేర్పడుటకుతప్ప వీరు ఫెడరేషనుయందు చేరుట కిచ్ఛగించరు.

బ్రిటిషు భారతరాష్ట్ర ప్రతినిధులకు ప్రతికూలముగా సంస్థానప్రతినిధులందరు వోటుచేయుదురని సంస్థానములు ఫెడరేషనుయందు చేరుటకు విరోధించునని హృదయములందు మరొక యూహీకాహము గలదు. సంస్థానములు దేశమునందొక ముఖ్యభాగముగుటంజేసి దేశాభివృద్ధికి బ్రిటిషుభారత రాష్ట్రములకున్నంత పట్టుదల, అభిమానము సంస్థానములకు సహితము గలదని.”

చివరకు గుండప్పగారితీర్మానము మూజువాణివలన అంగీకరింపబడెను.

అసంపూర్ణ మద్యపాన నిషేధము

కోలారుజిల్లాకు సమీపమునగల రెండుతాలూకాలలోనైనా మైసూరు ప్రభుత్వమువారు అసంపూర్ణ మద్యపాననిషేధప్రచారము పరీక్షార్థము జరుపవలయునను తీర్మానము శ్రీమురుగేశంపిళ్ళెగారు ప్రతిపాదింప ప్రభుత్వ సభ్యులగు యన్. మాధవరావుగారు బ్రిటిషురాష్ట్రములందు జరుపబడుచున్న యీయుద్యమమును ప్రభుత్వమువారు దిలకించుచున్నారనియు ప్రభుత్వమువారు దీనితో సహానుభూతి గలిగియున్నారనియు క్లోజెట్ పేట గ్రామాభివృద్ధికేంద్రమునందు మద్యపాననిరుత్సాహమునకు ప్రభుత్వమువారు ప్రయత్నింతురని తెలిపిరి.

రాజకీయ సంస్కరణములు

త్వరలో సంస్థానమునందు మరికొన్ని రాజకీయ సంస్కరణములను ప్రభుత్వమువారు ప్రసాదించుట కాలోచించి నివేదించుటకు అధికారులు, అనధికారులుగల యొకసంఘమేర్పరచుటకు ప్రభుత్వమును కౌన్సిలుద్వారా కోరుచున్నామను తీర్మానమును వర్తకసంఘ ప్రతినిధులగు పి. సుబ్బరామచెట్టిగారు ప్రతిపాదించుచు కొచ్చిన్, తిరువాన్కూరు సంస్థానములలో మైసూరు రాజకీయ సంస్కరణములలో సమముగా లేదనియు. ప్రజలకు మరికొన్ని అధికారములు ప్రభుత్వమువారు ప్రసాదించుట కొకసంఘమేర్పరచి సూచించవలయునని నుడివిరి.

బేలూరు శ్రీనివాస అయ్యంగారు (బెంగుళూరు) తీర్మానమును బలపరచుచు ౧౯౨౩ సంవత్సర ప్రసాదించిన రాజకీయ సంస్కరణములు ప్రజలకు ముఖ్యముగా యువకులకు సంతృప్తికరములు గా లేవనియు, హైదరాబాదు, బరోడా మొదలగు సంస్థానములకన్నా అత్యుత్తమముగా గలవనియు, తిరిగి సంస్కరణములు ప్రసాదించుటకిది సమయముకాదనియు నుడివిరి.

ప్రభుత్వసభ్యులు తీర్మానమునందు జరిగిన వాదోపవాదములకుసమాధానమిచ్చుచు తీర్మానము ప్రభుత్వమువారికి క్రొత్తగాదనియు, ప్రతిపాదకులు సూచించిన కమిటీనిర్ణయ సిద్ధాంతము ప్రభుత్వమువారికి అక్షేపణీయముగాదనియు, సమయమే తెంచిన సంస్కరణములు ప్రసాదింపబడితీరునని తెలుపుచు తీర్మానము నుపసంహరించుకొనుటకు కోరగా ప్రతిపాదకులుపసంహరించుకొనిరి.

కళాశాలపై జాతీయ పతాకము

(గోలకొండ ప్రతినిధి)

మైసూరు జన ౨౯

జనవరి ౨౬ తేది ఉదయం ౭ గంటలకు మహారాజ కళాశాలయందలి ధ్వజస్తంభముపై జాతీయపతాక మెగురుచుండుటచే ప్రజల కాశ్చర్యము, సంతోషము,అధికారులకు కలతలు యేర్పడుటవలన నగరమునందు సంచలన మేర్పడినది. జిల్లా మెజిస్ట్రేటు నగరమునందలి ప్రజాభవనములపై సంకీర్తనలకు జాతీయపతాక ప్రతిష్ఠ నిషేధించుటవలన యీ సంచలనమునకు కొంత ప్రాముఖ్యత యేర్పడినది.

కళాశాల భవనముపై జాతీయపతాక మెగురుచుండు విషయము నగరమునందు తెలియగనే కొందరు విద్యార్థులు కళాశాలకుచేరిరి. కళాశాల ప్రధానోపాధ్యాయులగు జె. సి. రోలుగారు కళాశాలకుచెందిన అధికారుల సహాయమున పతాకమును స్తంభమునుండి తీయించివేసిరి, దీనివలన పురవాసులలో అలజడి చెలరేగుచున్నది.

సభల నిషేధము

మాసనాయందు జనవరి ౨౫ తేదినుండి ౩ మాసములవరకు ౩ మైళ్ల అవరణములో ఊరేగింపులు, సభలు, పతాక ప్రతిష్ఠాపనములు,నగర సంకీర్తనములు, సమావేశములు సెక్షన్ ౧౪౪ ప్రకారము మెజిస్ట్రేటుగారిచేత నిషేధింపబడినవి.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad, Editor K Balakrishna Reddy